ఆనందాశ్రమగ్రంథరత్నమాల

శ్రీమదాంధ్రభాగవతము-కిత్తానుబైండు	3	0
డిటో కాలికోబైండు గిల్టుపేరు దళసరికాగితములు	4	0
శ్రీమదాంధ్రమహాభారతము-కాలికోబైండు గిల్టుపేరు దళసరి కాగితములు ఆదిపర్వసభాపర్వములు	1	12
డిటో ఆరణ్యపర్వము	1	12
డిటో విరాటోద్యోగపర్వములు	1	12
డిటో ఆదిపంచకము (ఆది-సభా-ఆరణ్య-విరాట ఉద్యోగపర్వములు ఒకసంపుటముగా)	5	0
డిటో భీష్మద్రోణపర్వములు	1	12
డిటో కర్ణ శల్య సౌప్తిక స్త్రీపర్వములు	1	12
డిటో భీష్మ, ద్రోణ, కర్ణ శల్య సౌప్తిక, స్త్రీపర్వములు ఒక సంపుటముగా	3	4
డిటో శాంతిపర్వము	1	12
నిర్వచనోత్తరరామాయణము అట్టబైండు	0	12
డిటో కాలికోబైండు దళసరికాగితములు	1	2
అమరకోశము త్రికాండము సటీకము ఇంగ్లీషు అర్థముతో	1	4
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము దళసరి కాగితములు కాలికోబైండు	1	8
మనుచరిత్రము సటీకము కాలికోబైండు దళసరికాగితములు	1	8
డిటో గిల్టుపేరు మిక్కిలిదళసరికాగితములు	2	8
విక్రమార్కచరిత్రము, పద్యకావ్యము అట్టబైండు	0	14
ఆంధ్రనిఘంటుత్రయము సటీకము దళసరికాగితములు కాలికోబైండు	0	12
డిటో డిటో అట్టబైండు	0	10
శ్రీమద్భగవద్గీత మూలము పాకెట్ సైజు	0	4
రాఘవపాండవీయము టీకాతాత్పర్యసహితం	1	8
ఆచార్యసూక్తిముక్తావళి	2	8
సుందరకాండ మూలం	0	12

శ్రీ

సంగీత సైంధవార్జునము.

ఇది

మ॥ రా॥ శ్రీ గాడేపల్లి సూర్యనారాయణశర్మగారిచే

రచియింపంబడి,

రాజమండ్రికాపరస్థులయిన

కర్రా అచ్చయ్యగారిచే,

మొదటికూర్పు 1,000

సి. హెచ్చి. కైలాసరావు బ్రదర్సువారి

కమలా ముద్రాక్షరశాలయందు

ముద్రించిప్రకటింపఁబడియె.

కాకినాడ.

1912.

రిజిష్టర్డు కాపీరైట్]

[వెల రు 0-8-0

ఆనందాశ్రమగ్రంధరత్నమాల

శ్రీమదాంధ్రభాగవతము-కిత్తానుబైండు	3	0
డిటో కాలికోబైండు గిల్టుపేరు దళసరికాగితములు	4	0
శ్రీమదాంధ్రమహాభారతము-కాలికోబైండు గిల్టుపేరుదళసరి కాగితములు ఆదిపర్వసభాపర్వములు	1	12
డిటో ఆరణ్యపర్వము	1	12
డిటో విరాటోద్యోగపర్వములు	1	12
డిటో ఆదిపంచకము (ఆది-సభా-ఆరణ్య-విరాట ఉద్యోగపర్వములు ఒకసంపుటముగా)	5	0
డిటో భీష్మద్రోణపర్వములు	1	12
డిటో కర్ణ శల్య సౌప్తిక స్త్రీపర్వములు	1	12
డిటో భీష్మ, ద్రోణ, కర్ణ శల్య సౌప్తిక, స్త్రీపర్వములు ఒక సంపుటముగా	3	4
డిటో శాంతిపర్వము	1	12
నిర్వచనోత్తరరామాయణము అట్టబైండు	0	12
డిటో కాలికోబైండు దళసరికాగితములు	1	2
అమరకోశము త్రికాండము సటీకము ఇంగ్లీషు అర్థముతో	1	4
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము దళసరి కాగితములు కాలికోబైండు	1	8
మనుచరిత్రము సటీకము కాలికోబైండు దళసరికాగితములు	1	8
డిటో గిలుపేరు మిక్కిలిదళసరికాగితములు	2	8
విక్రమార్కచరిత్రము, పద్యకావ్యము అట్టబైండు	0	14
ఆంధ్రనిఘంటుత్రయము సటీకము దళసరికాగితములు కాలికోబైండు	0	12
డిటో డిటో అట్టబైండు	0	10
శ్రీమద్భగవద్గీత మూలము పాకెట్ సైజు	0	4
రాఘవపాండవీయము టీకాతాత్పర్యసహితం	1	8
ఆచార్యసూక్తిముక్తావళి	2	8
సుందరకాండ మూలం	0	12

పీఠిక.

గుణగ్రహణ పారీణులరగు నో యాంధ్రసోదరులారా !

నాటకము లాడుటయందును జదువుటయందు నుపయోగింపఁబడుచుండినను దృశ్యప్రబంధములగుటచే మనముందు రంగస్థలమునకు సరిపెట్టఁబడుట ముఖ్యాంశము. అట్టులొనర్చుటలో నీసైంధవార్జునపు గథవంటి యుద్ధకథకు జాలఁగష్టమున్నదని నాయభిప్రాయము. ఏలయనిన యుద్ధము ప్రదర్శింపఁజేయుదమన్న నీచపాత్రప్రాబల్యమై చూపఱకు విసుకుఁబుట్టించుచు ప్రదర్శింపక మానుదుమన్న గథాస్వారస్యమం దందు జెడుటకు సిద్ధమగును. ఎటులైనను భారత యుద్ధమునందెల్ల ముఖ్యంబగు పద్మవ్యూహ సైంధవవధలు రెండును నాయీ రెండవ నాటకమునకుఁ గథాంశములగుటచే గొంచెమేని రుచింపక పోదని నానమ్మకము. ప్రదర్శకులనే వేఁడుకొనునది యొక్కటికలదు. యీనాటకమునందలి రంగములలోఁ దత్తద్విషయిక సంబరములఁ గూర్చుకొనక తమకున్నవానితోఁ బ్రదర్శింపఁ బ్రారంభించిన నాటకమునకు లేని విరసము దెచ్చునేమోయని జంకి యట్టివన్నియు సమకూర్చుకొనుఁడనుటయే నాప్రార్థన. ఇఁక గుణగ్రహణధురీణులగు మహనీయులతోఁ దప్పులు లేవని నేననలేను. ఉన్నవాని సకారణముగా నాకుఁ దెలిపియో మఱచినే గ్రహించి యానందించియో సంతుష్టులుగాక పోరను నిశ్చయముతో నాయీచిన్నిపాత్రము సరసాంధ్ర మహనీయులపాలఁ బడవైచుటకు సాహసించుచున్నాను.

ఇట్లు విన్నవించు

గాడేపల్లి సూర్యనారాయణశర్మ

పిఠాపురం.

ఈ నాటకమందలి పాత్రలు.

పురుషులు.

ధర్మరాజు—పాండవులలోనగ్రజుఁడు

భీముఁడు—రెండవవాఁడు

నకులుఁడు—నాల్గవవాఁడు

అభిమన్యుఁడు—అర్జునునికొడుకు

సారధి—అభిమన్యునిసారధి

సౌగంధుఁడు } ఖేచరులు
సౌరధుఁడు }

దుర్యోధనుఁడు—కౌరవుల రాజు

కర్ణుఁడు—దుర్యోధనుని స్నేహితుడగు అంగరాజు

ద్రోణుఁడు—అస్త్రగురువగు బ్రాహ్మణుఁడు

శల్యుఁడు—{ పాండవుల మేనమామయయ్యు - కౌరవులలోఁ గలసిన పోరెడు రాజు

దౌశ్శాసని—దుశ్శాసనునికొడుకు

దృష్టద్యుమ్నుఁడు—పాండవులబావ

శ్రీకృష్ణుఁడు—అర్జునుని బావయగు వాసుదేవుఁడు

అర్జునుఁడు—పాండవులలో మూడవవాఁడు కథానాయకుఁడు

సాత్యకి—కృష్ణునితమ్ముఁడు

చారిత్రుఁడు—వార్తావహుఁడు

స్త్రీలు.

సుభద్ర—అర్జునునిభార్య

ఓమ్.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

సైంధవార్జునము.

నాంది.

రంజిల్లంగఁ బాండవుల్ సమరధా ♦ త్రిన్ దాయలన్ గెల్వనే
దారిన్ బోయిన బాగౌనంచు మదిలో ♦ ధ్యానించి లోలో బ్రియం
బారన్ వారల కార్యసిద్ధికొఱకై ♦ యాదిత్యునేన్ మీరఁగాఁ
దేరున్ దోలెడి పార్థసారథిని మున్ ♦ దీవించు నెల్లప్పుడున్॥

(నాంద్యంతమున)

సూత్రధారుఁడు—(ప్రవేశించి) ఓహో! యీసభాసదు లెల్లరును నిండుజాబిల్లితో నుల్లసిల్లెడి యీ రేయి వీరరస ప్రధానంబగు నాటకమే కేనిఁ బ్రదర్శింపు మని కదా నన్నాజ్ఞాపించిరి. కానిమ్ము పారిపార్శ్వకునితో యోచించెద.(తెరవంక జూచి) పారిపార్శ్వకా!

పారి—బావా! యిదే వచ్చితి! నీవేదియో యోచించుచుంటివని నా చెల్లెలు చెప్పుటచే నేమియో యని యింతవఱకు రాకుంటిని,

సూ—ఏమియు లేదు. సుగుణశాలిణులగు నీమహాజనుల కోరిక దీర్చుట కుపయోగించు నాటకము వెదకుచుంటిని.

పా—పాడినదే పాటయను నట్లిదివరకెన్ని సారులో ప్రదర్శించి మూలఁబడవైచిన వానిలో వెదకినను వెదకినట్లు మన్ననుసామెత వృథాపోవని తలంచెద.

సూ—అయిన నీవు సూచించెడి దేదైన నున్నదా?

పా—ఉండకేమి. ఇప్పుడిప్పుడు లోకమునకుఁ బొడసూపుచున్న క్రొత్త నాటకములలో రసవంతమైనదేదియో యోచించుటయే నాసూచన.

సూ—అయిన సైంధవార్జునమనునది ప్రదర్శింతుమా?

పా—అందలి కథావిషయమెట్లుండును?

సూ—భారతయుద్ధమందెల్లముఖ్యంబగు పద్మవ్యూహ సైంధవ వధలు రెంటిని దెలుపును

పా—ఆహా! అట్లైన బావా! యదియే ప్రదర్శించెదము. ఏలయనిన.

సీ॥ కుంభవృష్టిగురియు • గొప్పమబ్బులువోనఁ
బటునిర్మల వియ • త్పథము వెలుఁగ
సలిలధారలచేత • జరితపత్రులూడ
నమలదళాంభోరు • హంబులలర
దుర్దినంబులు నెల్ల • దూరమైపోవంగ
నతిమోదకరహంస • తతులు వెలయ
నిత్యభీతిదమైన • నిర్ఘోషమడఁగిపోఁ
దళిగానపూరది • క్తటములొలయ

గీ॥ ధూళిరేఁగుచు నింగి • మేఘాళిఁజేయ
భయదకార్ముకములు శర • వర్షమీన
గర్భనిర్భేదసకలసై • న్యార్భటులను
సమరముల్ సేయఁగాఁదగు • సమయమిదియె!.

కావునఁ గేవల వీరరసప్రధానంబైన యీనాటకము సభాస్థారుల నానందింపఁజేయకమానదు.

సూ—సరే! నీప్రయత్నము మీఁద నీవుండుము.

పా—ఔనుగాని గ్రంథకర్త యెవఁడో చెప్పకయేయెట్లు?

సూ—మొన్నటిపాశుపతార్జున నాటక గ్రంథకర్తయగు గాడేపల్లి వంశోద్భవ వేంకటశాస్త్రి జ్యేష్ఠపుత్రుఁడైన సూర్యనారాయణయే.

పా—శైలియెట్లుండునోకదా!

సూ—ఆవిషయమంతయు గుణగ్రహణపారీణులగు నీమహాజనులే నిర్ణయించి మెచ్చటించెదరుగాక. మునుముందు-మనవర్ణనములేల?

(తెరలో).

మ॥ కుటిలద్రోణధరామరాశుగవర • క్రూరాంబుధారల్ సహిం
చుటయేకాక యనేకభీకర బలో • చ్ఛుంభజ్జలానీకమున్
బటువేగంబుననీదు మంధరధరా • భప్రాకటస్థైర్యలం
పటువీరాగ్రిసరద్విపావళిని • బద్మవ్యూహముఁ పెన్గటా॥

సూ—(త్వరతో) రారమ్మా ధర్మజుఁడప్పుడే ద్రోణుని పద్మవ్యూహమునకై చింతించుచునొక తట్టుజేరుచున్నాఁడు.

పా—సరే! పదపద.

(నిష్క్రమింతురు)

ప్రస్తావన.

ఓమ్.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

సైంధవార్జునము.

ప్రథమాంకము.

ప్రదేశము-రణభూమి ప్రవేశము-ధర్మజుఁడు

ధర్మజుఁడు. (ఖిన్నుఁడై)

మ॥ పటిలద్రోణధరామరాసుగవర • క్రూరాంబుధారల్ సహిం
చుటయే కాక యనేకభీకరబలో • చ్చుంభజ్జలానీకమున్
జటువేగంబున నీదు మంధరధరా • భ్రప్రాకటస్థైర్యులం
పటపీరాగ్రసరద్విపావళినిబ • ద్ధవ్యూహమాఁపెన్ గటా!.

ఏమి సేయుదు? దీని కేది తెరవు? ఎట్టెట్టో వనవాసంబుఁ గడపి యన్యదేశంబున సేవకావృత్తి నిర్వర్తించి బైటఁబడితిమి గదా యని సంతసింప నీ యుద్ధ మేటికి వచ్చె. పోనిమ్మట్లో భీష్ముఁ గెడప నీద్రోణాచార్యుం డేల యీ పద్మవ్యూహముఁ బన్నవలెను? నాకేమియుం దోఁచకున్నది. బలమా సన్నగిల్లుచుండె. అర్జునుఁడా పోయి యా గోపాలనారాయణులతోఁ బోరుచుండె. నిరీక్షించువారును గానరాదు. అదిగో! భీమన్నయు దీనమానసుఁడై యిటు వచ్చుచున్నాఁడు వీఁడేమియనునో కదా!

భీముఁడు—(ప్రవేశించి)

శా॥ అన్నా! యేమని చెప్ప నా గురుఁడభే • ద్యంబైన వ్యూహంబుఁ దాఁ
బన్నించెన్ గద దానిలోనికిసుర • వ్రాతంబుతో నింద్రుఁడై
నన్నెక్కంబు జనంగ లేఁడ! యతఁడున్ • నానావిధాస్త్రాళి చేఁ
గన్నన్ వీన్నదికాని యుష్టము జెలం • గన్ ముందు గానిచ్చెఁగా॥

కావున మనవారేరును వారిఁదేటిపాటిఁ జూచుటకు నోడుచున్నారు. కర్త వ్యమాలోచింపక తప్పదు. పద్మవ్యూహముఁ జెండాడుట ముందుకర్జము.

ధర్మ— అబ్బాయి! భీమసేనా! దీని కేదేనియుపాయము నెప్పటికిని కృష్ణుడర్జునులతోఁ బోయెంగదా! చిన్నప్పటినుండియు మనపై వాత్సల్య మగపఱచిన ద్రోణుఁడే యిటులొనర్చ నేమనఁగలము. పద్మవ్యూహమును జొరుట యెవ్వరి కింగాదు-(పరికించి) అదేమి (నేపథ్యమున జెద్దకలకలము)-

నకులుఁడు— (ప్రవేశించి యాత్రముతో) అన్నా! త్వరపడుము! త్వరపడుము! ద్రోణహతకుని కోల్తల కోర్వలేక సైన్యమంతయు గగ్గోలుపడుచున్నది వెన్నిచ్చిన వారలఁ ద్రిప్పుటకష్టము.

భీముఁడు— నకులా! యేమియీతొందర? మన బాలయుండెఁగదా మనుముఁడుఁదమ్ము మొగ్గరముం జొచ్చువారేరును గానరారు. మనమెంతగాంచుకొనినను లోని కిఁ బోఁజాలముగదా!

నకులు— దీనిం జెండాడువారా!

గీ॥ పార్థుఁడును కృష్ణుఁడునుదక్క • నెరులు దీనిఁ
జొచ్చి చెండాడు ధీరులు • జూడలేరు
అర్జునుండు మనలఁబెడి • యరుగుటఁగని
ద్రోణుఁడిద్దానిఁబన్నెఁబల్ • దుష్టబుద్ధి॥

ధర్మ— కష్టా! మన యభిమన్యుండో

నకులు— (స్మృతినభినయించి) ఔనౌనన్నయ్యా!

గీ॥ శత్రుభీకరుఁడు విజయ • పుత్రుఁడమ్మ
గర్భముననుండి యేపినెఁ • గంజవిధక
నక్రమంబుఁగావున నాయ • వక్రవిక్ర
మార్భ్యుఁబంపిన మనకుఁగా • ర్యంబు జరుగు॥ 4

భీమ— అన్నయ్యా! సంశయమేల యాతని బలపరాక్రమ విషయంబుల నెఱుం గుదుఁ బంపుటయే యుచితమని నాయభిప్రాయము

ధర్మ— తమ్ముఁడా! భీమసేనా! నెఱుఁగక పోలేదు కాని చిఱ్ఱవాఁడని శంకిం చుచుంటి కాని నకులా! నీవుపోయి యాతనిఁ దీసుకరమ్ము.

నకు— చిత్తము. (అని యేగి వెంటనే యభిమన్యుతోఁ బ్రవేశించును)

అభిమన్యుఁడు- తండ్రీ! నమస్కారము. (అని ధర్మజభీములకు నమస్కరించును)

ధర్మ— (లేవదీసి)

ఆ॥వె॥ సుకుమారరార! నలినలోచనరార!
మేరుధీరరార! వీరరార!
విజయపుత్ర రార! విజితశాత్రవరార
కాగవారి రార! ఖరకరాభ!

(ప్రక్కఁగూర్చుండఁ బెట్టుకొనును వారితో నందఱు గూర్చుండురు)

అభి— తండ్రీ! వీరధన్వైకశూరులగు మీరలు నన్నిప్పుడు రావించిన కార్యమేదియో యూనతీవేచుచున్నాను తండ్రులమాట జవదాఁటననియు మనవిఁ జేయుచున్నాను.

భీము— (విచారసూచకముగా)

ఉ॥ శాత్రవసైన్యమొక్కమొగి • శాతశరాతతఘాతచేతమా
గాత్రము లింతలింతలుగ • ఖండితమౌనటు జేయ మీరలే
చిత్రముచూచుభంగిమముఁ • జేరకయూరక యుండఁ బాడియే?

అభి— పుత్రునిమీఁద వత్సలతఁ • బొందివచింపుఁడు కార్యపద్ధతుల్. 6

నకు— అబ్బాయి! అభిమన్యూ!

ఉ॥ రుద్రసమానతేజుఁడు గు • రుండట రెండవభానుఁబోలియు
చ్ఛిద్రపరాక్రమంబున న • శేషబలాన్వితు లందఱాజిలో
భద్రతతోడఁదన్నుఁగొలు • వన్మనుముందుగ నిల్చియుండె సౌ
భద్ర! యిఁకెట్లు పోదుముక్రొ • పాముతు తేరును దారిఁజూపరే॥ 7

అభి— మ॥ వరవీరైకధనాఢ్యులార! శరవి • ద్యచ్ఛ్రేష్ఠులారా! ననున్
బరమప్రేమను బెంచు తండ్రులరసం • ప్రాప్తార్ద్రచిత్తంబుతో
నరిసైన్యంబులమీఁదికిన్ బనుపుడ • య్యా వేగమే నన్ను సం
గరరంగద్విశిఖప్రయోగకలనన్ • గాజించెదన్ శత్రులన్॥ 8

ధర్మ— కుమారా- సౌభద్రా!

ఉ॥ దుర్జయుఁడర్జునుండు కడు ♦ దూరమరాతులఁ గెల్వఁబోయె భూ
నిర్జరుఁడౌ గురుండునవి ♦ నీతిరతుండయి మొగ్గరంబొగిన్
గర్జమటంచుఁబన్నెను; వి ♦ కావికలయ్యె బలంబులక్కటా!
యర్జునపుత్త్ర! నట్టి పగు ♦ దయ్యా! నినుంబనుపంగ నెట్లగున్?॥ 9

అభి— తండ్రీ! యిట్లు శంకింప నేటికి?

ఉ॥ విష్ణుని యంశమైన యదు ♦ వీరుని యల్లుఁడ నాదునింక నా
జిష్ణునికూర్మిసూనుఁడన ♦ నేపనితాస్త్రవిదుండనై సుబా
రిష్ణులరైన మీరు వివ ♦ రించెడి దీవనలంది శౌర్యవ
ద్ధిష్ణుఁడనై రణస్థలిఁ జ ♦ రించిన నన్నులయుంచుఁకుండు నే? 10

నకు—క॥ అన్నా! యేటిభయము మే
మున్నాము గదయ్య రిపుల ♦ నోర్చుచుఁబోవన్
జిన్నొండంచుఁ దలంపకు
క్రొన్ననకు నుసారభంబు ♦ గొంచెంబగునే?॥ 11

భీము— అన్నయ్యా! యీవ్యర్థపుభీతి యేటికిఁ? కుఱ్ఱవాని నెక్కుటిగ వదలి మేమూరకొందుమనుకున్నారా! అదియుఁగాక!

గీ॥ కదనభూమిని వైరులఁ ♦ గదలమొదల
కుండనుద్దండభుజగదా ♦ దండములను
బిండిగుండగఁ జెండాడు ♦ మొండిబలమె
కాని యీగుంటచిక్కుల ♦ నేనెఱుంగ॥ 12

కావున నెట్లయిన నీకుఱ్ఱ నాశీర్వదించి సుక్షత్రియోచిత కీర్తికోలాలాలితుం జేయఁ బంపుఁడు.

అభి— తండ్రీ! యనుజ్ఞ నీవేడెదము.

గీ॥ క్షాత్రధర్మైకభూషణ ♦ పాత్రులైన
తమకుఁబుత్త్రుఁడ నయ్యునే ♦ ధరణిశత్రు
సైన్యములద్రుంచకుండుట ♦ శౌర్యమగునె?
ముదముతోడుత బంపుము ♦ మ్రొక్కువాఁడ॥

(అని సాగిలి మ్రొక్కును.)

ధర్మ— (లేవఁదీసి) వత్సా! లేలెమ్ము నన్ను దీనికింత వేఁడికొనవలెనా?

గీ॥ తల్లిదండ్రులానందాబ్ధిఁ • గొల్లగొనఁగ
శత్రుభీకరమారీతి • సంగరంబు
జేసిస్వస్థతఁ గీర్తియో • ప్పిల్లఁగాఁ
బొంది యానందవారధి • నందుదీవు॥ 14

అభి— తండ్రియాజ్ఞ (అనిమఱల మ్రొక్కి) సారథీ! సారథీ (అని పిలువఁగా నొకసారథి ప్రవేశించును).

సారథి— దేవా! నమస్కారము (ధర్మజునకు నమస్కరించి) కుమారా! యాజ్ఞ!

అభి— సారథీ! మద్రథంబుసకలాయుధోపేతముగా నమర్చివేవేగ తోడితెమ్ము నేనిదె తమ్ము మొగ్గరముఁజించి శత్రులఁజెండాడఁబోవుచుంటి

సారథి— చిత్తము (అని సందేహించును)

అభి— (చిఱునగవుతో) ఏమిట్లు సందేహించెదవు? యుద్ధమన్న భయపడుచుంటివా యేమి?

సారథి— కుమారుండుండ భయమేమిటికింగాని.

మ॥ పదియారేఁడుల బాలుఁడీవుకద! శుంభచ్ఛస్త్రవిద్యా విశా
రదదుర్యోధన ద్రోణ కర్ణకృపశ • ల్యద్రౌణిసంరక్షితం
బదియుందున్ గమలంపు మొగ్గరము కు • ఱ్ఱా! యెట్లుచెండాడెదో
కదనంబెట్లుచెలంగునో యనుచు • శంకల్ పుట్టవే నామదిన్?॥ 15

అభి— (చిఱునవ్వుతో) సారథీ! ఏమిటి ఆలాగా!

శా॥ ద్రోణుఁడంచు గృపుండటంచు మఱియా • దుర్యోధనుండంచు నే
సూనుండంచు భయంబుఁగొల్పకిఁక న • స్తోకాస్త్రసంఘాతితో
స్థానుండేయురుదెంచినన్ సురలతో • జంభారితావచ్చినన్
రానిమ్మెవ్వరినైన నేభయపసం • గ్రామంబులోఁ జెండెదన్। 16

సారథి— (సంతోషముతో) చిత్తము కుమారా! నేనిదే యేగి మద్రథంబాయితంబు జేసి దీసుకవచ్చెదను సెలవా?

అభి— సారథీ పో! పో వేవేగ రావలె.

సార— చిత్తము (నిష్క్రమించును)

సైంధవార్జునము.

భీము— సమరోత్సాహసంరంభుఁడై) కుమారా! సౌభద్రా!

ఉ॥ ఖండన మండలిన్ గుటిల • ఖాండజమండితమైన యామోనన్
జెండుము లోనికీవు చనఁ • జేరియ వారిత విక్రమంబునన్
గండరి గండలైన యల • కౌరవులన్ గలగుండు పెట్టియు
ద్దండగదోరుచండహతి • దండధరుండవఁ బింపఁ జేసెదన్॥

సారథి— (ప్రవేశించి) సర్వము సిద్ధమైనది.

అభి— సరే పద.

(నిష్క్రమింతురు)

ధర్మ— భీమా! మనమందఱము బహుజాగరూకులమై వాని వెనువెంట మొగ్గరము జొరవలెను సుమా!

భీము— చిత్తము (నిష్క్రమింతురు)
(వెంటనే యొక ఖేచరుఁడంబర మార్గముననే ప్రవేశించును)

ఖేచరుఁడు- భళా! భళా! శూరుఁడనఁగ నీకుఱ్ఱవాఁడే! అభేద్యంబగు నీమొనఁజించుటకు సాహసించునా? అన్నయ్యా! సౌగంధా! ద్రోణుని పోరుతో నేమి? యిటు రా మన యభిమన్యుని పోరుఁ జూచెదము.

సౌగంధు- (అంబరముననే ప్రవేశించి) తమ్ముఁడా సౌరభా! చూడుచూడుమా యభిమన్యుని ద్రోణునొక్క బాణముతో మూర్ఛపోఁగొట్టి యవలీల లోనికిఁ బోవుచున్నాఁడు

సౌరభు—హాయి! హాయి! మన భీమాదులును వెన్నంటుచున్నారు సుమా!

సౌగంధు- తమ్ముఁడా! యిదేమి సైన్యమంతయు నిట్లు కలగుండుపడుచున్నది?

సౌర— అన్నయ్యా! ఏమియోకాని నాకుఁ గానరాకున్నది. రజఃపటలము భూమ్యాకాశంబులు నిండ మిన్నుమన్నుం గానిపించుట లేదు.

సౌగంధు- (పరికించి) అల్లదిగో! మనయభిమన్యప్రియుక్త శరభిన్నశరీరా సృగ్వర్ష బిందువులచే ధూళియణఁగె (పరికించి) అయ్యో! తమ్ముఁడా! తమ్ముఁడా! యీసైంధవున కేమిపోగాలము భీమకోపానలమునకు శలభముగాఁ బోవుచున్నాఁడు? అయ్యయ్యో! యెవ్వియో పరుషములుగూడ నాడుచున్నాడు

[అంతఁ దెరలో]

గీ॥ ఓరి! భీముఁడ! నకుల! యో • రోరి! విరట
పోరిలో ననుమీఱెడి • వారె? మీరు
పాండవబలాటవికి నేనె • చండవహ్ని
నాదుబాణములవె మీకు • నాటఁబోడఁగ॥ 18

సారథి— అన్నయ్యా! అయ్యో! చూడుము పుత్రువెనువెంటఁబోఁబోవ నడ్డువచ్చిన సైంధవునితో భీముఁడెట్లు రోమకషాయితాత్ముఁడై హుమ్మని యాడుగఁజూచి పలుకుచున్నాఁడో!

[తెరలో]

గీ॥ ఏమిరా! సైంధవా! వన • భూములందు
నాఁడు నాచేతి లావునుఁ • జూడలేదె?
నిలుమునంగర భూమిలో • నిముసమైన
మరుగదాదండమున నీ • యుసురుఁదీల్తు॥ 19

సారథి— అనుజా! హాయి! హాయి! యీభీమునిగద నెంతలాఘవముగాఁ దెగగొట్టివేసినాఁడా సైంధవుఁడు. (ఆతురముతో) ఓహో! యీసారి సైంధవుఁడు చచ్చుట నిజమిఁక నేమున్నది? హాహా విరాట్ద్రుపద దృష్టద్యుమ్న సాత్యకి ప్రముఖులగు యోధులెల్లరు నొక్కపెట్ట శరనాదంబపారంబుగా బలుపుచు సముద్రములఁబోలె నురువడించుచుండిరి.

సారథి— అన్నయ్యా! ఇదేమి? నఱికిన కదళీ తరువులవలె నీకాళ్ళల మంతయుఁ దురగద్విపములతో జాఁపకట్టుగ నేల కొఱగినది. ఆహా సైంధవుని పరాక్రమము భీష్మద్రోణులకైన నిట్టి కార్యంబసాధ్యంబకాదే! (పరికించి) అయ్యయ్యో పాండవయోధులెల్లరు వెన్నిచ్చిరి.

[తెరలోఁ బెద్దకలమైన తోడనే]

శా॥ ఏమీ! పాండవయోధులార! చనునే • యిట్లందఱున్ బాఱఁగా
మీమీదేహములెప్పుడున్ దిరములే • మీకెంతయున్ లజ్జలే
దే? మానంబును వీఁడిరే? సబలమై • దేవాసురుల్ రాఁగసం
గ్రామంబందున భీతిఁబొందఁదగునే • రారండు వేవేగమే॥ 20

సౌగం— తమ్ముఁడా! చూడుచూడుము భీముని వాక్కుల విని యోధులెల్లరు సైంధవునిపైఁ గలియుచున్నారు.

సౌరభ— అన్నన్నా! చిరుతపోరులలో సహితము జావదెబ్బలఁ దిను భీతనికి బలపరాక్రమము లెక్కడివి?

సౌగ— తమ్ముఁడా దీనికింతయేటికి?

గీ॥ దేశకాలమనుసరించి • యీశుకైన
నుద్భవించుత లెపుడు లే • కుండబోవు
బహుదరిద్రతచేఁగుందు • వాఁడొకండు
కాలగతి ధనవంతుఁడై • క్రాలుఁగాదె?॥ 21

సౌర— ఔనౌ నదనిజమే కాని బలపరాక్రమములు కాలగతిచే వచ్చునవి కావని నాయభిప్రాయము ఏలయనిన?

గీ॥ వేమునకు దీపెప్పుడు సంభ • వింపఁగలదె?
యిసుక పట్టుల వరిపంట • పొసఁగఁగలదె?
నక్కనోటఁగానంబువి • నంగలామె?
పిఱికిపంద విక్రమమున్ • విధమె కాదె?॥ 22

కావునఁ బిఱికిపందలలో మొదటివాఁడైన సైంధవున కెద్దియేని మహాత్మ్య. రణంబుండనోపు లేకున్న మహాబల శౌర్య సంపన్నులగు పాండవులేడ వీఁడేడ?

సౌగం— తమ్ముఁడా! మన కెందులకీవృథా వాగ్వాదము వాఁడుగో కలహభోజన ప్రియుఁడగు నారదుఁడు మనవలెనే యుద్ధముఁజూడగోరి యదృశ్యరూపమునఁ దాండవమాడుచుండె వాని నడుగు మంతయుఁ దెలియును.

సౌర— సరే. మహాత్మా నారదా! సైంధవున కీపరాక్రమముగూడ ద్వాపర విచిత్రములలోనిదేనా?

[తెరలో]

ఔనుగాని దీనికి నొకకారణము గూడనుండె. అఁడట్లు భీమాదులచేఁ బరాభవింపఁబడి యీశ్వరుంగూర్చి తపంబాచరించినాఁడు. అప్పుడాశంకరుడిచ్చిన పాండవుల నిలువరించుటకు దినమీదినమే! ఇదియే యీ యార్భాటమంతయు.

సౌర— సరి సరి మహాత్మా! అభిమన్యునకుఁ జాలఁగష్టమే

[తెరలో]

ఇందుమూలముననే కాదు వానికి మోసగించుటయే కాని వెడలివచ్చుట తెలియదు.

పౌర౧— తమ్ముడా రారమ్ము పోయి యాబాలుని పోరే చూచెదము.

(అని యిద్దరు ప్రక్కకుం బోవుదురు).

పౌరభు—(మూండేసిభయాతురములతో) అయ్యో! అన్నయ్యా! నాకు మిగుల భయము గలుగుచున్నది. ఈబీభత్సాకృతిం కెందిన భైభత్స్యయుద్ధము జూడఁజాల (మఱలఁ బరికించి) ఆహా! అన్నయ్యా! కౌరవసైన్యమను సముద్రమును సౌభద్రుఁడను బడబానలము పీల్చిపిప్పిఁజేయుచున్నది సుమీ!

పౌర౧— (పరికించి) ఇంతయుద్ధము మనమొక్క చోటనుండి కాంచలేము నీవక్కడకు బొమ్ము.

పౌర— సరే. (అని ప్రక్కకుఁబోవును)

పౌర— తమ్ముడా, తమ్ముడా! అయ్యయ్యో చూడుచూడుమా కరులగములు వజ్రపాతపర్వతములబోలి దేవోపహతకాల మేఘములకరణి నొక్కమొగిఁజిదుప చిదుపలై భూమిపై రాలినవి.

పౌర— అన్నయ్యా ఏమని చెప్పుదును? ఆరువందల రథికులు రథాశ్వసూతకేతనములతో రణపటలమును గలసిరి. అబ్బ! నీకగపడుచున్నదా కదా యీకాల్బలముపాట్లు? (పరికించి) అన్నయ్యా! అయ్యయ్యో! దుర్యోధనుఁడు రథముపైఁబడిరొ నన్నా కర్ణుఁడుపాఱిపోయె. అశ్వత్థామ యభిమన్యుప్రయుక్తకూరనారాచము వక్షస్థలమును నుచ్చిపోవుటచే నట్టె చిత్రరథుఁడలెఁ గే తనఫులీయ్యకొఱగెను.

పౌర— పౌరశా! పాపమీ ద్రోణుఁడు గీర్వాణజానిమనుమని బాణజాలమునకు ప్రాణములు వీడినట్లు రథముపై సోలినాఁడు. నారాయణ! నారాయణ! దుశ్శాసనుఁడు తన రథశకలములే తనపైఁ బడనట్టె యడఁగియుండె.

పౌరభ— అన్నయ్యా! వినుమా యభిమన్యుఁడేమో యనుచున్నాడు.

[తెరలో]

శా॥ ఓకీ! కర్ణుడ! తొలి ద్రోణ! కృప రో ♦ శ్రీకీశతా సౌబలా
మీరల్ పాండవులన్ గలంచఁగలరే? ♦ మీప్రాణముల్ నావియా

క్రూరాస్త్రప్రముఖాయుధాహతి విప్రడై • క్రోలుంజూడియాతో
బారావారగభీరధీరధనుఁడౌ • పార్థాత్మజుండే నెసూ 23

[పెద్దకలకలము]

సౌగం— తమ్ముఁడా! ఏమిది యింతకలకలము?

సౌభ— అన్నయ్యా! అట్లభిమన్యుఁడార్చి పేర్చి కార్చిచ్చు శుష్కాటవిఁబడునట్లు కోదండజ్యానాదఘూర్ణద్బ్రహ్మాండుఁడై శరపరంపరలఁ బుంఖానుపుంఖముగాఁ బఱపుచు నురువడింప నిలువఁజాలక సైన్యంబంతయుఁ గలగుండుపడి వెన్నిచ్చి పరువంజొచ్చె.

సౌగం— ఔనౌనా నిప్పటికీఁ గాన్పించెను. అయ్యో సింగంబులం గనుంగొని పాఱు బశువులభాతి యోధులందఱుం బాఱఁజొచ్చి రయ్యయ్యో

సౌర— అన్నయ్యా! హాయిహాయి! వెనువెంటనే మన సౌభద్రుఁడును గొల్లచే గోవులఁ దోలునట్లు ద్రోలుచున్నాఁడు. అన్నయ్యా ద్రోణుఁడేఁడీ?

సౌగ— అదిగో యామూలనుండి యేదియో యెట్టకేలకు ధైర్యముఁ దెచ్చుకొని వా కుచ్చుచుండె.

[తెరలో]

ఓహోకృపా! ఓకర్ణ! ఓరోరి దుశ్శాసనాది కౌరవ యోధులారా! ఏల యీలీలల నాలమునుండి బేలలై తొలంగఁ జూచెదరు చాలుఁజాలునిలుడు నిలుండు

ఉ॥ సంగర రంగమందు రిపు • సాయకముల్ తగులన్ గలంగిబల్
సింగములన్ గనుంగొనియ • శేవభయార్తతఁ బాఱునట్లుగా
రంగతతుల్ పరెన్ బరువ • రాజులుగారఁటె ? సిగ్గులేదెమీ
కుం; గులగౌరవంబుతమ • కుంగలదేరణ భూమియాఁగదే ॥ 24

సౌగ— తమ్ముఁడా! చూచితివా యాద్రోణుఁడన్న పోటుమాటల కులికి యోధులెల్లరు తమ తమబలంబులతో నురువడించుచుండిరి.

సౌరభ— అయ్యయ్యో! అన్నయ్యా, యీవెడంగుబుద్ధి దుర్యోధనుఁడు సౌభద్రుపై వహ్నిజ్వాలలఁ బడకెంచు మక్షికంబు చందంబునఁ బోవుచున్నాఁడు.

సౌగ— వినుమా కృపాచార్యుండేదియో యెలుంగెత్తి చెప్పుచున్నాఁడు.

[తెరలో]

శా॥ ఏమీ బొమ్మలఁబోలి నిల్చెదరు మీ • రీరాజసౌభద్రుకై
భీమంపుంబలిగాఁగ నీవలచిరే • బీభత్ససూనుండు మీ
కే మీకష్టుఁడటంచుఁ దోఁచెనఁటె? వె • య్యేలా? యితండెప్డుసం
గ్రామంబందున శూలపాణి యనినిక్కం • బాత్మలో నమ్ముఁడీ॥ 25

సౌరభ— ఓహో పుఁరుత్పాదితశౌర్యోత్సాహులై ద్రోణకృపాశ్వత్థామాదియోధులెల్ల రు దుర్యోధనుఁదలమిగిలియొక్క పెట్టునదట్టముగా నంపగములఁబర్వికొను చు నభిమన్యుపైఁ గవిసిరి.

సౌగం— తమ్ముఁడా వీరలెన్నిసారుల మొసలుఁ గూర్చుకమీఁదఁ బడినను సౌభ ద్రునితోఁ జాలరుసుమా! చూడు మప్పుడే యాఁబోతులఁ గనిన బెబ్బులిఁబో లె బొబ్బరించుచు నబ్బలంబుల నుబ్బడంచుటకై మెఱుంగు వాలుటమ్ము లఁ గుప్పఁగూరఁగాఁ బఱపఁదొడంగె.

సౌర— అన్నయ్యా! ముదుసలియగు కుంభసంభవుండు వేవేగయయ్యెద్రి మను మనిపైఁ దొడరె.

సౌగం— అబ్బా కనఁబడిరి. అయ్యో! ద్రోణుఁడు చచ్చె నిఁక నేమున్నది. కుమారుం డాగ్నేయాస్త్రమైతె

సౌర— అన్నయ్యా భయిములే దద్దాని వారుణాస్త్రమున మఱలించి తోడన బ్రహ్మా స్త్రమేసె నాద్రోణుఁడు.

సౌద— హాయిహాయి! ద్రోణప్రయుక్తబ్రహ్మాస్త్రము బూదిఁగలసినది.

సౌర— అన్నయా విజయాత్మజా శుగాసన నిర్ముక్తవిష ప్రోద్ధిత ఘనశక్తిచే ద్రోణుఁడు మూర్ఛిల్ల సూతుండవులకు రథముతోలుకొని పోవుచున్నాఁడు.

సౌగ— తమ్ముఁడా! ఏదియెట్లున్నను.

గీ॥ అసుహృద్రయెట్టి తపంబుఁ • జేసెనొక్కొ
విజయుఁడే దేవతలను సే • వించెనొక్కొ
శత్రుసంహారకారక • పుత్రవరుఁడు
మేరుధీరుఁడీతఁడు జ • న్మించుటకును॥ 26

సౌర— ఔనౌనన్నయ్యా;

గీ॥ రణపటిష్ఠుండుధీరుండు ♦ రాజులకును
వేదవేదాంగకుశలుండు ♦ భూదివిజుల
కాత్మజులుగాఁగఁబుట్టి గా ♦ ర్యంబుజరుగు
మఱియెటుల్ మాఱఁగలికాల ♦ మహిమసుమ్ము॥ 27

అదియుఁగాక.

గీ॥ పిఱికి పందలు మూఢులు ♦ వేనవేలు
గలుగనేటికిఁ దమతల్లి ♦ కడుపుచేటు
చండరిపుభీకరుండు పు ♦ త్రుండొకండు
గలుగఁ జాలదె? దివిదివా ♦ కరునిమాడ్కి॥ 28

(పరికించి) అయ్యో అన్నయ్యా! మనము నూడనేలేదు అప్పుడే రణభూమి యంతయు రక్తసముద్రమైయుబుకుచున్నది.

సౌగ— తమ్ముఁడా! వాఁడుగో దుర్యోధనుఁడు లేటమొగముతోఁ గర్ణునియొద్దకే గుచున్నాఁడు అల్లదిగో దూరముగా ద్రోణుఁడును జేరుచున్నట్లున్నది. రా రమ్మటు పోయివారి యధీరాలాపంబుల విందము

సౌర— సరే.

(నిష్క్రమింతురు)

[వెంటనే కర్ణదుర్యోధనులు ప్రవేశింతురు]

దుర్యోధనుఁడు—మిత్రమా అంగరాజా! యిదేమి యిటుల వచ్చినది?

కర్ణుఁడు—ఏమున్నది? మనగ్రహచారము లేకపోయిన

గీ॥ అమరసైన్యముతోడిజం ♦ భారికైన
బహుగణములతోఁ గైలాస ♦ వాసికైన
దేఱిచూడంగ రాకుండు ♦ ధీరవరులు
కల్గుఁడగు వీనిచేఁగలం ♦ గుటయె కలదె?

ఇట్టి సుభద్రాసుతుండు దుర్నిరీక్ష్యుండై యొకగడియయున్న మనమందఱము జమపురికి విందుకేగుట నిశ్చయమే; ఇప్పటికే వీనిచే నారువేల రథికులు నంతకొక మహాఁగు దంతావళములు నంతకొక వేఁడుఁగు వాహనములు నంతపదాదులు నేల కొఱగిరి. కర్తవ్యమేమియుఁ దోచకున్నది. మనయోధుల బలంబులును గ్రమక్రమంబుగ క్షీణించుచున్నవి.

దుర్యో— (నిరుత్సాహముతో) అయ్యో మనమనుకున్నవన్నియు గొంతెమ కోర్కెలే
యౌనా? లోకగురుండగు ద్రోణుండును సన్నగిల్లె.

(ద్రోణుఁడు ప్రవేశించి ఖిన్నుఁడై యూరకుండును)

దుర్యో— మహాత్మా గురుప్రవరా!

ఉ॥ ఏమనివిన్నవింతు మన • హీనదశన్ జతురంగసైన్యముల్
భూమికిఁ జాలఁగానొదిగె • భూసుర! భాసుర బాణకౌశలుం
డామహితాత్ముఁడేయు నిశి • తాసుగముల్ బహువీరవారమే
మేమియటంచునెంచుక స • హించక కించఁజరించిరక్కటా॥

కర్ణ— (వికటముగా దుర్యోధనునితో)

గీ॥ సర్వసేనాధిపతి భూసు • పర్వుఁడితఁడు
మీదుమిక్కిలి శరగురుం • డాదినుండి
యట్టి యితడుంటనీకేటి • యార్తి? కంద
పిలకకును దురదబ్బ • చ్చలికి నేల?

ద్రోణు— (కర్ణునితో) కర్ణా! ఏటికట్లనియెదు?

క॥ ముమ్మారున్ సౌభద్రుం
డమ్మాడ్కిన్ నొలయనేయ • నడమకముఱలన్
సమ్మతి సేవలతోనే
నమ్మహితాత్ము సెదురంగ • నరసితి కాదే?॥ 32

అదియుఁగాక.

గీ॥ సకల గుణాఢ్య మాన్యుఁడు • శత్రుసైన్య
సంహరణ చణైక బలుఁడు • సమరభూమి
జేతఁగోదండకాండంబు • చెలఁగుచుండ
నితనిఁ జనకంగ ఫాలాక్షుఁ • డెట్లుచూచు?॥ 33

దుర్యో— మహాత్మా! మీరలే యిట్లన్న నెట్లిఁక. శిష్యుండ నన్ను రక్షింపుఁడు.

ద్రోణు— రాజా

చ॥ పలువురు చుట్టుముట్టి కడు • వంచనయొప్పుచుఁ దలంచ కాతనిన్
సులువుగ విల్లునన్ విఱిచి • సూతునిఁ జంపి రథంబుఁ గూల్చియా

వలసమయింపనెంచినను ♦ వచ్చునుగాని శరాసనంబొగిన్
మెలఁగుచుఁ బాణిసున్నఁదర ♦ మే పరమేశునకైన నొంచఁగన్॥ 34

దుర్యో— మారణధర్మము మారణకర్మమే కదా! మహాత్మా!

కర్ణ— ఔనౌనందులకు! సందేహమేమి?

ద్రోణ— (తనలో) ఇటులంటి నేటికి నామాటదాఁటక యీబూటకులు మోసను జేయ సాహసించుచున్నారు కాలము నీమహిమ కాఁబోలు నిదియంతయు.

దుర్యో— మహాత్మా! రండు యేదియో చూచుకొందము.

కర్ణ— చూచుటయేటికి? నేనుంటినిగదా?

దుర్యో— సరేనడువుఁడు

(నిష్క్రమింతురు)

(తరువాత రథారూఢుఁడై సారథితో నభిమన్యుఁడు ప్రవేశించును)

అభి— సారథీ! కౌరవయోధులెల్లరు పోయినపోకగా మరల రాలేదేమి?

సారధి— కుమారా! యింక్కడి కౌరవ యోధులు

మ॥ భవదస్త్రప్రకటానల జ్వాలరతి ♦ జ్వాలావృతంబైన కౌ
రవసైన్యోద్ధితశుష్కవృక్షసహితా ♦ రణ్యాంబుమార్క్యనిసా
దవరోద్యచ్చటులచ్ఛటాచ్ఛటముతో ♦ దందహ్యమైయుండఁగా
రవయోధాళి యెటులక్కనంబడుసుభ ♦ ద్రాపుత్ర ధైర్యాత్మతన్॥ 35

అభి— దాగికేమిగాని చూడుసారథీ!

చ॥ సులువుగ నాదువెంట మొనఁ ♦ జొత్తుమటంచు వచించునాడు తం
డ్రిల రథముల్ కనంబడవు ♦ ద్రోణకృపాదివిరోధియూథమున్
గలసియు జే మెలంగనటఁ ♦ గావరమొంది యెవండు పాండుసూ
నుల సమరస్థలిన్ నిలిపె ♦ నో తెలియన్ బరికించుసారథీ॥ 36

సారధి— కుమారా! దూరముగాఁగాంచుము (వ్రేలితోఁజూపుచు)

గీ॥ వరవరాహధ్వజాలంకృ ♦ తరథమయ్యె
దే. యలజయద్రథుని దది ♦ తేజిచూడ
రాకభీకరంబయ్యె సం ♦ గ్రామభూమి
ధర్మజాదుల తేరుల ♦ చాఁజూడు॥ 37

అభి— సారధీ! శౌనొనుగాన్పించుచున్నది. ఏమిది విఖ్యాతయోధుఁడగు సైంధవుఁ డేలకో పాండవుల నిలువరించు నంతటి బలాఢ్యుఁడయ్యె కాని కానీ యి ప్పుడైన నేమయినది సారథీ.

గీ॥ మన రథంబునువానికై ♦ మఱలనిమ్ము
వానిఁజంపియే వేవేగ ♦ వత్తుమిటకు
విక్కడరణంబు చేయఁగ ♦ నేరలేరు
కాన మనల కాక్షేపణ ♦ మైనలేదు॥ 38

సారధి— చిత్తము (అని రథమేగుట సూచించునంతలో పెద్ద కలకలము తరవాత)

(తెరలో)

గీ॥ ఓరిసౌభద్ర యేడకుఁ ♦ బాఱిపోదు
వాలమున నిన్నుసమయింతు ♦ మాగుమటనె
చచ్చుటకు ముందువచ్చునీ ♦ చచ్చుతెలివి
తోడనిప్పుడే నీవుచూ ♦ తువుదివంబు॥ 39

అభి— (మహోగ్రకోపముతో)

శా॥ ఛీఛీకౌరవరాజపోషితపశు ♦ శ్రేష్ఠంబులారా! రణ
త్ర్యాచారక్షుభిత ప్రిచారఖలులా ♦ రా! రాజులేమీరలున్
నీచంబంచుఁదలంచకేరణములో ♦ నిర్లజ్జులై పాఱితే
నాచేతన్ కనుఁగొందురండి చటికిన్ ♦ నాకంబుజూపించెదన్॥

(అంత బాణపరంపరఁ బర్వికొనుచు ద్రోణదుర్యోధన కర్ణాది యోధులు ప్రవేశింతురు)

అభి— ఓహో! కౌరవయోధులారా! చూడుడు నాబాణంబులు మీప్రాణంబులఁ గ్రోల నాలుకలుఁగ్రోలుచున్నవి. (అస్త్రపరంపరలేయును)

దుర్యో— కర్ణ! చచ్చితినిరాఁ! బాధనటించి మఱల బాణము వేయును)

శల్యు— హాయిహాయి. యీదెబ్బ సౌభద్రునిదని చెప్పకయే చెప్పుచున్నది.

(మూర్ఛిల్లి మఱల లేచును)

ద్రోణ— అబ్బబ్బ! దెబ్బలికిఁ వోరవ కురంగమైతినిగదా:

అశ్వ— ఛీఛీ మనబలశౌర్యము లేమిటి? (ఒఱగి మఱల లేచును)

కర్ణ— (రహస్యముగా)

ఉ॥ కౌరవ యోధులార! వి • శిఖంబులకున్ భయమొందిపాఱున
ట్టీరణభూమిదాటి వెను • కేగిధనస్సుమ ద్రుంతుమీరు నీ
వీరుఁడునన్నుఁజూచుచును • పేశరవారపరంపరన్ ద్వరన్
సారథిరథ్యముల్ త్రుటిని • జంపుదుమంచు నిజంబుఁజెప్పినన్॥ 41

యోధులు— పోపొమ్మని చేయుదుము.

అభి— గీ॥ ఏమిరా! సూతజానీకు • నామవాచ్య
రాళిఁజవిఁజూపవలెనె? తి • రంబునిలుము
యూరకే నినుఁజెంచెడి • వారుజూడ
బంపుమ నిపుడునిన్నుని • లింపపురికి॥ 42

(అని యొకబాణమునేయ నాతఁడుపాఱిపోవును);

కర్ణ— (అభిమన్యు కౌరవులు పోరుచుండ వెనుకఁ బ్రవేశించి) నేనిదే వీని ధనుః కాండము తెలియకుండఁ గొట్టెదను (బాణమువేయ ధనుస్సు విఱుగును)

అభి— (ఆశ్చర్యముతో వెనుకకు దిరిగి) ఏమిది. ఛీఛీ మహాత్మా! (అని యనుసరికొ ద్రోణాది యోధప్రయుక్త బాణములచే సారథి రథము రథ్యములు నేలం గూలును) ఛీఛీ దురాత్ములారా! (అని యంబరమునకు నొకకత్తితో నెగిరి(
గీ॥ ఆఁడువారికి తేని భ • యంబుఁజెంది
సంగరాచారములనన్ని • ద్రుంగఁజేసి
సారథంబును భగ్నంబొ • నర్చినట్టి
తుచ్ఛులార! నిలుండాజిఁ • ద్రుళ్లడంతు. 43

(అనిచిత్రగతుల నంబరమున నేతిరుగును.)

దుర్యో— గీ॥ అయ్యొ నామీఁదఁబడి వీఁడు • హతముజేయు

కర్ణ— విల్లుద్రుంచుమ ననుజంపు • మేగమితఁడు

అశ్వ— చాపఁడంచునయార్ద్రితఁ • బడయున్నె?

శల్య— బాబో నాప్రాణములకాశ • వదలుకొంటి.

(అనిభయార్తులై పరువులిడుదురు.)

ద్రోణు— శభ్భా! ఎగిరిపడియెదవేల! ఇదిగో నీవాలువ్రాలును.

(అనియాతని ఖడ్గమును బడఁగొట్టును.)

అభి— (తన విఱిగిన రథముపైనున్న గదతో నంబరమునకేగి)

క॥ ఓరీ! మూర్ఖుడ ద్రోణా!
నీరాజానీక మడఁగు • నిక్కము నాచేన్
బోరన్ నిమదసంబాగుము
నీరధిగంభీరుఁడితఁడు • నీచేఁబడునే?

(అనిభూమికిలంఘించును.)

వైశ్వానసని- (సమీపించి)

క॥ రాఁగదరా యిటువేగమె
సాగదరా యిపుడు నీకు • నాకముజూపన్
సాగదు రమ్మిట మదకున్
సాగదు రమ్మింక చటియాట • చక్కఁగ నీకున్. 46

అభి— క॥ నాకదనంబున నీచే
నాకదనంబుగ నిలంగ • నవ్వారెనన్నున్
నాకుల మేసరియానెడ
నాకుల మొందించినిన్ను • నక్కడఁ ద్రుంతున్, 47

(ఇద్దరుకొంతతడవాలము జేసి భూమికివ్రాలుదురు.)

దుందుభుల మ్రోతతో యవనిక జాఱును.

ఇది ప్రథమాంకము.

ఓమ్.

శుభమస్తు.

సైంధవార్జునము.

ద్వితీయాంకము

ప్రదేశము—ధర్మజసభ

ప్రవేశము—ధర్మజ భీమాదియోధులు దుఃఖాక్రాంతులై

ధర్మ— హా! హా! లోకైక ధనుర్ధరా! వీరాగ్రగణ్యా! అయ్యో! ముద్దుకుఱ్ఱ! పదియారేండ్లకే ముదిసిన ప్రమానివైతివా?

సీ॥ నినునమ్మికొనియున్న ♦ నీతండ్రులగుమాకు
నేదారిఁ జూపినీ ♦ వేగినావు
కడుపార నినుఁగన్న ♦ పడఁతిసుభద్రకుఁ
బుత్రశోకంబెట్లు ♦ పోవునయ్యా?
నిను దైవముగ నెంచు ♦ వనితయుత్తరనీవి
యోగమునెట్లింక ♦ నోపఁగలదు?
నినుమూలముగ నెంచి ♦ కొనివృద్ధిఁగనఁజూచు
భరతవంశమెటు ని ♦ ల్వంగఁగలదు?
గీ॥ అక్కటా యిందఱికిని ♦ నొక్కపరుసు
మాఱుచెప్పకేముందుగా ♦ జాతినావె?
దైవమైనను నీపైని ♦ దయఁదలంచ
లేకపోయెనె లోకత్ర ♦ యైకశూర!!.

అకటా! యీదుఃఖమాపఁజాల నేనేమిసేయుదుఁ దమ్ముఁడర్జును మోమెట్లు చూచువాఁడ?

గీ॥ ముద్దుగారెడి సూనుని • మూఢబుద్ధి
మొగ్గరంబులోనికిఁబంపి • మోఱకులగు
వారిచేతఁజంపించితి • పోరసేను
సుతవియోగార్తుఁడర్జునుఁ • జూడఁగలనె? 2

(అని తలఁగొట్టుకొని యేడ్చును)

భీము— (భోరని యేడ్చుచు) అయ్యయ్యో! అన్నయ్యా! వాని చావునకు నేనుగాని మీరుగారు.

చ॥ వెనుకనె యంటివత్తునని • వీరము లెన్నియొ పల్కి సైంధవున్
జెనకఁగలేక చచ్చినయి • చిత్తమునందొక యింతయేనియున్
మనసుతుఁడంచు నెంచకయె • మార్తురకిచ్చితి నేనె యింతకున్
ఘనమగు కారణంబకట! • కాల్చనె నాభుజశౌర్యసంపదల్॥ 3

హాహా! పితృవత్సలా! అయ్యో విజయైకపుత్రా! నేనటుల జెప్పకుండినను నీకంత మూడకుండు నేమోగదా! ఇఁక నెట్లు కృష్ణార్జునులఁజూడఁగలను? నాకడుపుచెరువగుచున్నది. నేనీదుఃఖాంభోనిధినోలలాడఁజాలహో ముద్దుకుఱ్ఱ!

గీ॥ ఏఁడి నాపుత్రుఁడెక్కడ • నేగెనంచు
నధికవాత్సల్యమునఁజూడ • నభిలషించు
నీదు తండ్రికి దుఃఖంబు • నివృత్తిల్ల
నేవిధైతివటంచేమి • నేవచింతు?॥ 4

(అని యేడ్చును)

దృష్ట— మాన్యులారా! శత్రువులఁ జెండాడి వీరోచితంబైన మరణంబు నొందినవానికై యిట్లు వాపోవఁదగదు. రణములో జయమిద్దరికిని రాదుగదా? కృష్ణార్జునులు మాత్రమంత యెఱుంగని వారలా కావున మీమీశోకంబులోదార్చుకొనుఁడు.

ధర్మ— అయ్యయ్యో! బావ!

ఉ॥ మారసమాన తేజు సుకు • మారశరీరుఁ ద్రిలోకశూరునిన్
మేరుధరాధరాభధృత • మేఘనినాదవరస్వనున్ ధరా
భారవిమోచకాతిచణు • భారతవంశసుదీపకున్ ముదం
బారఁగఁ బెంచుకొన్న సుతు • నయ్యయొ చంపుకనిల్వ లేమహో॥ 5

(అని యేడ్చుచు) హా! నవమోహనాకార! హా! శశిరేఖాప్రియా! నిన్నే మని మఱచిపోదమురా కుఱ్ఱా! నాకీశోకమెట్లు పోవునురా నాయనా! అబ్బ! నీసుందరవదనారవిందము గనఁబడవేమిరా పుత్రా! పుత్రా! పుత్రా! అయ్యో తమ్ముఁడా అర్జునా నీ ప్రేమానిధి యడుగంటినది. నీముద్దులమూట దొంగిలింపఁబడినది అయ్యో మనవంశవృక్షము ఛేదింపఁబడినది. ఇఁక నేమున్నదిఁక నేమున్నది. కొమ్మలులేని పాండవవృక్షము మిగిలినది అయ్యో! కృష్ణ భగవానుఁడా! నీచెల్లెలు సుభద్ర నేమని యూరడింతువు? నాకేగతిఁజూపెదవు? అయ్యయ్యో ఇఁక నేవారిమొగంబులఁ జూడఁజాల హా! విజయాత్మజా! హా కౌరవసైన్యాటవీదవానలా! హాహా కురుయూథజీమూతమారుతమా ఎక్కడ డాగితివి. 'మాకేది తెరవు జూపుదువు నిన్నే దైవముగా నెంచు గర్భాలసయగు విరాటపుత్రి కేమని సమాధానము చెప్పుమంటివి? నీతల్లి సుభద్ర నేమని యూరడింపుమంటివి? అయ్యయ్యో! కుఱ్ఱా నీకెట్టిపాటు తటస్థించినదిరా! బాబా!

సీ॥ ముద్దుగారెడి నీదు • మోముఁజూడక యున్న
నిముసంబు నేనెట్లు • నిలువగలను?
నీతోడిలోకమై • నినుఁ బెంచు నీతండ్రి
కేమంచు నివ్వార్త • నెఱుఁగఁజేతు
నీతోడరాలేక • నినుఁ జంపికొంటిమం
చేడ్చునీ యోధుల • నెట్లు తేర్తు?
శోకాంబుధిన్ మున్గి • శోషిల్లు నీబంధు
వుల నెట్లు నేనింక • బోధ సేతు?
గీ॥ హా సుభద్రాసుతా! విజ • యప్రమోద
చండరిపుభీకరా! ముఖ • చంద్రుఁ జూప
వేర రావేర! యోదార్ప • వేర నన్ను;
గౌఁగిలియ్యవవేర • యోకంజనయన! ॥ 8

(అని మూర్ఛిల్లును)

భీము— (ఇదివఱకు దుఃఖాంబుధిని మగ్నుఁడై) హా! యభిమన్యా! నీకెట్టిపాటు వచ్చినదిరా బాబూ! అయ్యో మాకన్న ముందుగ నీవే స్వర్గముఁ జూడఁబోదలంచితివి

రా! నాయనా! కాలమా! యెంతవిపరీతమైతివె! కృష్ణా! త్రికాల వేదివి నీకైనఁ దెలియలేదా? తెలిసిన నుపేక్ష సేయుదువా! నీకుమాత్రమల్లుఁడు కాఁడా? అయ్యో! ఖేచరులారా! మీరైన నెలుంగెత్తి యర్జునుతో నుడవలేక పోతిరా? చెప్పిన రాలేకపోవునా యాతఁడు వచ్చిన నింతమూఁడునా? అహో హతవిధీ! యెంతదలఁచితివి! ఆహా పసికూనా!

గీ॥ సంగరాంగణంబునశత్రు • సైన్యములను
నోడఁబుచ్చినీతోడ మ • హోన్నతదశ
నందుదుమటంచు నెంచితి • మంతెకాని
యిట్లుకడతేఱుదువటంచు • నెఱుఁగమయ్య॥ 7

(అని మూర్ఛిల్లును)

ధృష్ట— అయ్యో! వీరలందరుపుత్ర వాత్సల్యమున నెంతయు దురపిల్లుచున్నారు. ఏమి సేయుదు? నాకు నింతగాదుఃఖము గలుగఁజేయుచున్నయతఁడు వీరినిట్లో నర్చిన వింతయేమున్నది? ఇఁకనర్జునుఁడేవిన్నయెడల నేమిజరుగునోకదా! కృష్ణుఁడే తెంచినఁగాని వీరి ననునయింపుట సాగదు.

(అంతఁబాంచజన్య దేవదత్తములు వినంబడును)

ధర్మ— అయ్యయ్యో! పాంచజన్యదేవదత్తములు వినంబడుచున్నవి, నీతోయుద్ధము లోనికిఁ రాలేకున్నను స్వర్గమునకును రాలేకపోదునా కుఱ్ఱా! నాకెంతవంత గల్పించితివిరా బాబు. వారల మోములెట్లు జూడఁగలను? (అని యేడ్చును)

(అంతదూరమున ద్వారముకడ కృష్ణార్జునులు ప్రవేశింతురు)

అర్జునుఁడు—బావా! వాసుదేవా!

ఉ॥ ఏమిది నామనంబిపుడు • హీనతఁ బూని తిరంబులేకయే
వేమరుఁ గొట్టుగాడెడి • వివేకము గూడనశించుచుండె సం
గ్రామమునందుడస్సినటు • గాదనువున్ వడఁకన్ దొడంగెనీ
భూమినెమూడ వింత తల • పుల్ పొడసూపుచునుండునామదిన్॥ 8

కృష్ణా— ఏమిది యర్జునా! యిటులనుచుంటివి? సకేమిభయమూ!

అర్జు— ఎగతాళిఁగాదు బావా!

క॥ ఎన్నో యపశకునంబులఁ
గన్నారంగాంచుచుంటిఁ • గంజనయనా

యన్నలుఁదమ్ములకట యె
ట్లున్నారో తెలియరాదు ♦ యూహింపంగాన్॥

కృష్ణ— అర్జునా!

ఉ॥ ఏటికి నిట్టివింతలిటు ♦ లెంతయు వంతలనొందనౌనె? నీ
బోటి మనోబలాఢ్యునకుఁ ♦ బోలునెయిట్టుల దుర్నిమిత్తముల్
పాటిగఁదెచ్చుటల్? మనసుఁ ♦ బట్టగలేవకొ? మాటిమాటికిన్
లేటమొగంబుఁ జేసుకబ ♦ లే తిఱుగాడఁగ నౌనెపార్థివా!॥ 10

అదియుఁగాక.

గీ॥ అతిబలాఢ్యులైనట్టి నీ ♦ యన్నదమ్ము
లకు సుఖంబుగలుగకున్నె? ♦ యకట యేదొ
యొకచిఱుత నష్టము గలుగ ♦ నొకటికలుగుఁ
గాక దానికై యింత శో ♦ కంబదగునె?॥ 11

అర్జు— (మఱింతయధైర్యముతో) కృష్ణా! నాకేమియోకాని యట్టి ధైర్యముండకు న్నది నాకేదియోగొప్ప యాపత్తు సూచించుచున్నది. ఇట్టి నామనస్తాపము నకుఁ గారణముండకపోదు.

(ప్రక్కలఁపరికించి) ఇదియేమికృష్ణా!

సీ॥ వందిమాగధులేల ♦ వనటబొందినయట్లు
స్తోత్రపాఠములేక ♦ తొలఁగుచుండిరి?
బ్రాహ్మణవ్రాతంబు ♦ పాపంబు నామోముఁ
జూడనొల్లనియట్లు ♦ చూచుచుండిరి
పరిచారకులిదేల ♦ పాడువార్తలనేవొ
చెప్ప నొల్లనియట్లు ♦ తప్పుకొనిరి?
శిబిరంబుఁజూచిన ♦ శిథిలమైనటులుండి
చేటుగాలమదేదొ ♦ చెప్పఁదొడఁగె

గీ॥ సంజ వేళయౌనంతనె ♦ చటచటబడెడి
భేరి ఢక్కా నినాదంబు ♦ వినఁగఁబడదు
యిట్టి వన్నియుఁజూడ నే ♦ నిప్డుధర్మ
జాదుల విషయమై శంకి ♦ తాత్మునగుదు॥ 12

కృష్ణ— (తనలో) అయ్యయ్యో! నన్నే యట్టుల దుఃఖవార్థిలో ముంచుచున్న నీవింత బాలీతనికిట్టుండుట వింతగాదు. నానోట నే యితనికిఁ జెప్పలేను ధర్మజుఁడే చెప్పగాక. (ప్రకాశముగా) అర్జునా!

అర్జు— ఏమి యర్జునుఁడింక రానురాను నాకు మఱింత వంతదొంతరెక్కుచున్నది! కృష్ణా! (విచారముతో)

గీ॥ మనలదేవదత్తధ్వని ♦ వినినతోడ
నెదురువచ్చెడు సుతుఁడేల ♦ యెదురురాఁడు
వాని నేనమ్మియున్నా నా ♦ వీనులిపుడు
నెట్టిఘోరవార్త వినునో ♦ యెఱుఁగనకట!॥ 13

కృష్ణ— ముందెందులకీ చింత లోనికిఁబోయి ధర్మజునడిగి తెలుసుకొందము. రారమ్ము.

అర్జు— అయ్యో నాకాళ్లాడకున్నవి.

క॥ ఏవానిన్ నేనెప్పుడు
బూవున్ బలెఁజూచికొంచుఁ ♦ బూనికఁబెంతున్
దేవా! వానికి నేదో
దైవంబోర్వకయె సల్పఁ ♦ దాళఁగలానే॥ 14

(అని చలికిలఁబడును)

కృష్ణ— ఏమిది యర్జునా నిజము తెలియకిట్లు దురపిల్లనగునా? జేలవగుచుంటివిసుమా

అర్జు— ముకుందా! ఏమిది నాదుఃఖమునకంతయుఁ నాయనుంగు కుఱ్ఱఁడే మైనచో నాబ్రతుకెట్లు? నాకాళ్లు తడఁబడుచున్నవి. కృష్ణా నేను లోనికి రాలేను

కృష్ణ— అయ్యో నీవట్లధైర్యపడనగునా?

(అని యర్జును జూచునంత నే గొల్లని యేడ్చుచు మొగములు దిగవాల్చిన యోధులమఱుదునకు డీసుకేగును]

అర్జు— [సమీపించి దుఃఖాతురముతో జతికలఁబడి]

ఉ॥ అక్కట వీరలందరును ♦ నాననముల్ దిగ వ్రాలవైచినా
పక్కకుఁజూడ కేడ్వసమ ♦ రంబున నాదగుముద్దుపట్టి తాఁ
జిక్కెనటంచు నిక్కమది ♦ నీ! యిఁకనెందుల కయ్యజీవముల్
దక్కెడువయ్యయోపరశు ♦ దార్ష్ట్యనకున్ విజితారి పుత్రికా॥

(అని మూర్ఛిల్లును)

ధర్మజభీములు—హా! హా! యభిమన్యా (యని మూర్ఛిల్లుదురు)

కృష్ణు— (దుఃఖమాపుకొనలేక యర్జునుమీఁదఁబడి) హా! హా! సుభద్రాసుతా! హా! త్రిలోకశూర! హా! పితృవత్సలా! హా! హా! యభిమన్యా నీకెంతగతి పట్టినదిరా కుఱ్ఱా! అయ్యో! యర్జునా నీకీపుత్రశోకంబబ్బదను కొంటినోయి. అయ్యయ్యో సుభద్ర నేమనియూరడింతును. అబ్బబ్బ శశిరేఖా నీపాట్లు నేనెట్లు జూడఁగలను? ఆహా! ఆనాటి వివాహపుఁబోరే యింత దెచ్చి పెట్టినదా! అర్జునా నీవింత శోకంబులో మునుంగ నారాతిగుండెయుం బ్రద్దలగుచున్నది తేలెమ్మిఁక నోర్వలేను. క్షత్రియుల కిట్టివి తప్పవు. (అని యేడ్చును).

అర్జు— (మూర్ఛదేఱి) హా! హా! నాకుమారా! నీకెంతలోఁగాలమైనదిరా పుత్రా! తండ్రీ నేనెట్లు బ్రతుకఁగలను నాకేదిదిక్కు?

సీ॥ హాకుమారా నీదు ♦ రాకేందువదనసం
దర్శనంబునఁగాక ♦ తాళఁగలనె?
హా! పుత్రకా నాదు ♦ పాపంబుచే నీవె
ముందుగా నాకంబు ♦ నందితయ్య
హాకుఱ్ఱ! నీవె నా ♦ నాకుద్ధరింతువం
చెంచితిఁగాని యి ♦ ట్లెంచనయ్య
హా! ముద్దుపట్టి నీ ♦ యమ్మ నీకై యేడ్వ
నేనిజూచుక యూర ♦ డిల్లమందు?
గీ॥ హా! కొడుక! నినుఁజూచి మే ♦ నుందలమును
బ్రితుకుచుండఁగ మాలదై ♦ వంబు నిన్ను
నెగురవైచుకపోయెనే ♦ తగునటంచు?
నేమి నేయుందు నింకనా ♦ కేదిదిక్కు? 16

(అని తలగొట్టుకొని యేడ్చును.)

కృష్ణు— అయ్యయ్యో! అర్జునా! ఇంత కడుపు పగుల దుఃఖించుట తగదు. శత్రువీరులఁ జెండాడి క్షత్రియోచితంబైన మరణంబు నొందినాఁడు

(ధర్మజునివైపుఁదిరిగి) రాజా! నీవునిట్లువాపోవనగునా లేలెమ్ము నీయర్జునుఁ జూచికొనుము.

అర్జు— కడుపు పగులుచునేయున్నది. దుఃఖమెక్కడిది? నాగుండె రాతిగుండెకాని మఱేమియుఁగాదు. హాకుమారా! త్రిలోకశూర!

సీ॥ ప్రేవులుమాలలా • బెడిదంపురక్తంబు
గంధమానీకు • నోకమలనయన
కాకియేకీరమా • ఢాకినీభూతముల్
దాసీజనంబులా • భాసురాంగ!
శిరములేయుపధాన • వరములానీకు ర
క్కాళియే దీపమా • యచలధీర?
ఛత్రముల్ పువ్వులా • చిత్రిమా మొండెముల్
మురిపెంపుఁబటములా • ముద్దుకుఱ్ఱ
గీ॥ మాంసమస్తిష్కపేశల • మహియెనీకుఁ
బట్టుపరుపుల మెత్తని • పాన్పుఁటోయి
శత్రుభీకర మానీదు • సమరధర్మ
మనెడిభార్యతోడ సుషుప్తి • నందితయ్య॥ 17

కృష్ణ— అర్జునా! ఏటికీ వెఱ్ఱితలంపులు లేచి నీయన్నదమ్ముల నూరడింపుము

అర్జు— అయ్యో! మమ్ముండఱిని నాముద్దుకుఱ్ఱండే యూరడించినాఁడు మాగొంతె మఱొక్కలన్నిటి కంతము జూపి మమ్మీతీరున నన్నుఁగలసికొమ్మని యూరడించితివిరా? తండ్రీ.

చ॥ నిను నరగంటయైనవిడ • నేఁతని నీదగు భార్యనుత్తరన్
ఘనమగుశోక వహ్నిమఱు • గన్విడితేయకటా యరాతిశో
షణచణ! నీదుతల్లిసుత • సంపదలేమిని దీనఁజేసితే?
రణమహినీ కు దేహము డి • రంబగు బూడిద దోఁగియున్నదే?॥ 18

అయ్యయ్యో అన్నయ్యా! ధర్మజా మనలనందఱి గోతిలోనికిఁ ద్రోసి స్వర్గమున కేగిన నాముద్దుకుఱ్ఱఁడెట్లు తలఁచ కొలఁదికిమించెనో తెలుపవా?

ధర్మ— (అర్జునుఁ గౌఁగిలించుకొని యేడ్చుచు)

గీ॥ గురుఁడు పన్నినతమ్మిమొ • గ్గరముఁ జించు
వారిఁ గానక యభిమన్యుఁ • బంపి నేనె
వానిఁ జంపించితిని గటా! • పార్థ నేఁడు
పుత్రఘాతుకుఁడేన సూ • పుడమి నిపుడు॥ 19

అర్జు— హా! పుత్రా! హా! యభిమన్యూ! త్రిలోకవీరుఁడవయ్యు నెట్టి యిక్కట్టులఁ బాల్పడితివిరా తండ్రీ! నీకుఁ దమ్మిమొగ్గరముఁ జించుటయే కాని వెడలి వచ్చుట చెప్పలేక పోతినిరా బాబూ! నేనే యింతటి పాపమున కొడిగట్టితిరా నాయనా! నేనేమి సేయుదురా బిడ్డా! నాకీదుఃఖమెట్లు పోవురా నాయనా! నేలేనని యెంచియే యీవ్యూహము పన్నఁబడినదిరా! తండ్రీ!

క॥ కట్టా! ద్రోణుండా! నా
పట్టికొఱకె పన్నితయ్య • పద్మవ్యూహం?
బెట్టుల మనసొప్పెను నీ
పట్టికొఱకె యింత సేయఁ • బాఱుఁడవుకదే॥ 20

కృష్ణ— ధర్మరాజా! నీవట్లనుట తగునా? నీవేమి చేసితివి? కాని మన భీమాదుల వెంటనరిగిరా లేనేలేదా?

ధర్మ— ఉ॥ ఏమని చెప్ప? సంగరమ • హీస్థలి నట్లభిమన్యుఁడక్కటా!
యామొనఁ జించి లోనికి మ • హాద్భుతమారఁగఁ బోవ వెంటనే
మేముఁ జనంగ మధ్యమున • మించినవిక్రమ మొంది సైంధవుం
డేమియొ కాని యడ్డుపడి • హీనులఁ జేసెను మమ్మునందఱన్॥ 21

అర్జు— (దుఃఖముతోఁ గూడిన మహోగ్రాగ్రహముతో) ఏమేమి? ఎంతపని జరిగినది ఓరోరి సైంధవ ఛండాలా! ఎంతఁ జేసితివి! ఓహో! అగ్రజా ధర్మజా! కృష్ణ భగవానుఁడా ఓపంచభూతములారా!

మ॥ వినుఁడీ నాదు ప్రతిజ్ఞ సైంధవుని నే • వీరుండు రక్షింపగాఁ
జనినన్ భీకరసంగరాంగణమునన్ • సర్వారివీరుల్ కనుం
గొనఁగా సూర్యుఁడు రేపు గ్రుంకుమును పే • క్రూరంబుగాఁ జంపుదున్
కానరన్ జేయనిచో, ధనూవరముతో • బూదైపోదును గాగ్నిలోన్

(ధనుష్టంకారము చేయఁగను తోడనే భేరీఢక్కానినాదములు వినంబడును.)

కృష్ణ— అర్జునా! నీప్రతిన మఱొకలాగగునా?

అర్జు— సాక్షాత్పరమేశ్వరుండవైన నీవుండ నాకేటికి బావా?

కృష్ణ—ధర్మరాజా! మేముపోయి సుభద్రాదుల నూరడింతుము సెలవా?

ధర్మ— మహానుభావా! చిత్తము.

(అని యందఱునిష్క్రమింతురు)

ఇది ద్వితీయాంకము.

ఓమ్.

శుభమస్తు.

సైంధవార్జునము.

తృతీయాంకము.

ప్రదేశము—సుభద్రాంతఃపురము

ప్రవేశము-సుభద్రార్జునులు కైదండఁబూని తోడనే కృష్ణుఁడు

సుభద్ర—(ఏడ్చుచు) ద్విపద.

ప్రాణేశ మురిపెంపు ♦ బాలునివీఁడి
ప్రాణంబు నిల్పంగ ♦ వశమౌనె మనకు?॥ 1

అర్జు—(ఏడ్చుచు) కాంత! దురంతశో ♦ కంబునమున్చి
యంతంబుఁజేయంగ ♦ నబ్జజుఁడెంచె॥ 2

సుభ— ఏడఁబోతివికుఱ్ఱ! ♦ ఏలమాకడుపు
మాడఁజేతువురార! ♦ మారశరీర!॥ 3

అర్జు— పృథివీతలంబేలి ♦ పేరొందెదంచు
విధువంశదీపక ♦ వెత్తితోనుంటి॥ 4

సుభ— అయ్యయ్యొ నాపుత్త్ర! ♦ యరిసంఘమలరఁ
జయ్యనంబోదువే ♦ స్వర్గంబుఁజూడ॥ 5

కృష్ణ—(కన్నీరుఁదుడుచుకొనుచు)
అమ్మ! సుభద్ర! నీ ♦ యాత్మజుఁడరులఁ
గిమ్మన నీకచె ♦ క్కిదివంబుఁబోయె॥ 6
వానికై యిట్లెంతొ ♦ వందురఁదగునె?
శ్రేని బిడ్డలకిట్టి ♦ క్రియకాదె కీర్తి॥ 7

అర్జు— కాలంబు మూడెనే ♦ గక్షగట్టఁబసి
బాలుఁడై దొఱకెమా ♦ ప్రాణాలులేవె?॥ 8

సుభ— మా ప్రాణములకన్న ♦ మక్కువఁజూపు
పాపనిఁజంపదై ♦ వంబెట్లు కడఁగె?॥ 9

కృష్ణ— గీ॥ అమ్మ! దేవుఁడుచంపెనం ♦ చనగఁబోకు
వానియాయువు మూఁడిన ♦ వాఁడుపోవు
బోవుచు విమలకీర్తిని ♦ బొందినాఁడు
పోవువానితో మనమును ♦ బోవుటున్నె॥ 10

కావున నీవలపంతఁ దక్కి కొండంతభారము మీఁద వైచుకొనిన నీమగని నోదార్పుము. అదియుఁగాక క్షత్రియకాంతవైన నీవిప్పుడు సంతసింప వలసిన సమయమేయిది! ఏలయనిన.

ఉ॥ సంగరమందు శత్రువుల ♦ సర్వసుపర్వులు హాయిహాయనన్
రంగదఖండితాశుగ ప ♦ రంపరఁగుయ్యుడఁజేసియేగనో
యంగన! నీతనూజవరుఁ ♦ డట్లగుటన్ దగవీరమాతవై
భంగితశత్రుఁడైన నరు ♦ భామినివైతివి చింతయేటికే?॥ 11

కావున నీవెడగు చింతలుమాని ధైర్యము వహించి కించ నొందక నామాట విని నీమగనినోదార్పుము.

సుభ— (ఏడ్చుచు) అయ్యయ్యో! అన్నయ్యా!

ఉ॥ యెవ్వని మోముఁజూచుకమ ♦ హీవరులందఱు యుద్ధరంగమం
దవ్విధి నిల్చిరో యెవని ♦ కైవసుధాసతి వేచియున్నదో
యెవ్వనితోడి లోకమయి ♦ యుండఱనుంటిమొ యట్టిపట్టియే
చివ్వునఁబోవ ధైర్యమఁట ♦ ఛీయిఁక నెందులకయ్యజీవముల్॥ 12

అర్జు— హా! సుభద్రాకుమారా! ఆహా శశిరేఖాప్రియా! అయ్యో నాయనా చతురుదధిపరీత ధరావలయం బేలుదువనుకొంటి గాని యింతలో నంతముఁ జెందుదు వనుకొనలేదురా తండ్రి! పరమనిర్భాగ్యులమగు మాకేల పుట్టితివిరా! ఇఁక నెవ్వరికైన బుట్టిననీపాట్లు తప్పిపోవు నేమోకదరా పుత్రా! ఆపాడుపద్మవ్యూహమేటికి నా బ్రాహ్మణ పాతకుఁడు పన్నవలె నీసైంధవ ఛండాలుఁడేటికి మనవారి నిలువరింపవలె?

సుభ— (దుఃఖాతురయై) నాకడుపుఁ దరిఁగోయుచున్నది నాయనుంగుకుఱ్ఱా! నన్నే మని యూరడిల్లుమందువు నాకేది తెరవుజూపింతువు? నేనెట్లింకఁబదిమంది లోఁ దిరుగాడఁగలను? నాముద్దుముచ్చటల నేరుదీర్తురు. అయ్యయ్యో! మా వంశమునకు మొలకయేది? అబ్బబ్బ! యీదుఃఖమాపుకొనఁజాల! అన్నయ్యా! నీవేదియో త్రికాలవేదివనుకొంటిని నీకైనఁదెలియలేదా! ఆహా! శాఖా! నా కుఱ్ఱను రక్షింపలేకపోతిగా; నాకడుపు చెఱువగుచున్నది అహా! నాబిడ్డా! ఎక్కడకుఁబోతివి. ఇఁకనేడియో యుత్తరమాకొక కొమ్మఁజూపుననుకొంటిమి అదియేమాకు దిక్కైనదా ?

కృష్ణ— అమ్మా! సుభద్రా! ఏటికీవెర్రితలంపులు! నీకుర్రని కాయువుమాఁడి ననాపఁగలవారుండిన నేమిసేయుదురు! ఇఁకనైన నీదుఃఖము మానుము. ఉత్తరాగర్భమే మనకేడుగడయను కొనవలసివచ్చినది. ఉన్నంతతో సంతసింపకపోయిన వారినితోఁబోవుట లెక్కడనైనవండునా ? అర్జునా? కర్తవ్యాంశము మఱచి ప్రాకృతునిఁబోలి దుఃఖాక్రాంతుఁడవై యేలదురపిల్లెదవు. క్షత్రియకులమందుఁ బుట్టుపత్రినరునకునిట్టివితప్పవుకదా? అదియుఁ గాక క్షణభంగురములైన నీదేహములకై యిట్టివెలవంత బొందఁదగదు సుమా! ఏడిరొట్లున్నను గులాచారము మఱువనగునా? యుద్ధరంగమం దెల్లి నేమిజరుగవలసియున్నదో యోచించి తత్కార్యనిర్వాహనమందాసక్తియుండు టొప్పుఁగాని యిట్లుపోయినవానికై యూరక వాపోవఁదగునా! ఏడ్చినలాభమున్నదా! అమ్మా! సుభద్రా! నీకేమివెర్రి! ఇంక నిల్లెందులకేడ్చెదవు? ఏడ్చిననీకుర్రవాని సంపాదింపఁగలవా? లేలెమ్మా కన్నులఁ దుడిచికొనుము. దివ్యమంగళవై నీమగనికేఁ ప్రతి విజయమునకై నీయిష్టదైవతముఁ బ్రార్థించుము నీమగనిబాగే నీబాగుఁ-శుచివగుము లేలెమ్ము. అర్జునా! యుద్ధప్రారంభమందు నాచదివిన చదువుల నట్టేటఁగలిపితివా? లేలెమ్ము- యూరకవాపోవ లాభము లేదుసుమా !

అర్జు— బావా! దుఃఖమేలేదు. హృదయము బాయిరై యేయున్నది నాముద్దు బిడ్డఁడెప్పుడునన్ను వదలెనో యప్పుడే నిశ్చలమైనది. కర్తవ్యమునకేను న్నాడి. శత్రుఁడైనఁ బావవలె నేనైనఁగావలె

(తెరలో)

గీ॥ పాఱిపోవంగనీకేటి ♦ భయముచెపుమ ।
కర్ణుఁడాదిగాఁగల్గుయో ♦ ధార్ణవంబు ।
దాటఁదరమెఱవునకుఁబో ♦ శాటమందు ।
సభయమిచ్చితిలెమ్మిఁక ♦ నడలనేల ? ॥ 13

అర్జు— బావా ! యీకంఠస్వాన మెవరిదియైయుండునో ?

కృష్ణ— ఇఁకనెవ్వనిది. ద్రోణునిదే! సైంధవునికేయభయమిచ్చి నట్లగపడుచున్నది.

(మఱలఁదెరలో)

దేవా !మనవార్తావహుఁడు చారిత్రుఁడు ద్వారముకడవేచి యున్నాఁడులోనికి సెలవా ?

అర్జు— వేవేగప్రవేశపెట్టుము. దేవీ ! యుద్ధప్రచారము వినఁగూడని నీవులోనికిఁ బొమ్ము.

సుభ— చిత్తము (నిష్క్రమింపఁగాఁ జారిత్రుఁడు ప్రవేశించును)

చారిత్రుఁడు-జయము జయము భూపాలచంద్రా !

అర్జు— చారిత్రా ! విచిత్రంబు లున్నవియా ?

చారి— దేవా ! రోదనంపుఁగౌరవశిబిరమునుండి యేతెంచుచుంటి.

కృష్ణ— రోదనమేలరా వారికి ?

చారి— వారికిఁ గలిగిననేటి విజయమే కారణము.

అర్జు— అదెట్లురా ?

చారి— గీ॥ మోసములుజేసి జయమును ♦ బొందినట్టి ।
కౌరవులకు భవద్దివ్య ♦ గాండివప్ర ।
యుక్తశరవర్షభయమింత ♦ యుండఁబోదె ? ।
గర్భనిర్భేదములగువా ♦ క్యములవినరె ? ॥ 14

అర్జు— (విచారసూచకముగా ఆపైనసస్మత్కుమార భానుఁడ స్తమించిన దాదినేమి జరిగినదో సవిస్తరముగా విన్నవింపుము.

చారి— దేవా ! అవధారు. అట్లుద్రోణాసన్యాభిమన్యకుమారులిరువాగువారచ్చెరువడిచూడ, వినూనచారులెల్లరు ముక్కుమీఁద వ్రేలువైచికొని యుక్తై

యాశ్చర్యపడ, స్వర్గపుర కాంతలురారమ్మనిపూలమాలికలెత్తినిలువఁ బోరిపోరి, వీరోచితమగు, విజయశ్రీ గ్రహించి, దివినలంకరించిరి.

కృష్ణు— తరువాతఁ దరువాత

చారి— దేవా! అదేమి సంతసమోకాని కురురాజాది ధార్తరాష్ట్రులెల్లరుతమసుతు డనిఁ బడెనని యూవంతయు, విచారింపకయే, తుచ్ఛవిజయ మొందితిమి కదా, యనియైన సిగ్గులేక, చంకలెగురవేయఁ దొడంగిరి.

కృష్ణు— సంతసము గాకేమిరా వారికి ?

గీ॥ కురుకులబలాటవీదవా ♦ నలుఁ డనిమిషు ।
దుర్నిరీక్ష్యశరాసన ♦ దోర్బలుండు ।
మీఁదఁబడి చంపఁగానుద్య ♦ మించుసింగ ।
మును సురపురికినంపిన ♦ ముదముగాదె ? ॥ 15

అర్జు— తరువాత.

చారి— తరువాతనోదేవ ! ద్రోణుఁడుతానే యీమోసమునకుఁ గారణమనియో లేక దేవరకిది యెట్లును తెలియకపోదని భీతియో, కాక కుమారునిపై సహజప్రేమయో కాని, సైన్యమునకు ముందుగానే, ఖిన్నుఁడై తనరథముఁద్రోలించుకొనిపోయె. అశ్వత్థామయు, వెంటనంటె. కృపుఁడు గోడమీఁది పిల్లివలె, గజతండములలోఁ బడిపోవుచుండెను.

కృష్ణు— మోసములు జేసితిమని, పశ్చాత్తాపమై యుండవచ్చును.

అర్జు— గురుపుత్రు లిద్దరిట్లు పోవుటజూచి కౌరవులేమైన ననుమానించలేదా ?

చారి— అనుమానించక పోవుటకుఁ గర్ణుఁడులేఁడా ? అవధరింపుఁడు. అట్లుపోవుచున్న ద్రోణాశ్వత్థామలు వినునట్లు కర్ణుండురారాజుతోనిట్లనియె.

శా॥ కంటే ! మిత్రమ బ్రాహ్మణత్రయముసం ♦ గ్రామంబులోనీజయం ।
బుంటన్ జూడఁగలేకయో నరప్రీతా ♦ పోత్తాపభీతార్తతో ।
గంటుల్ వారినదేహబాధవలనో ♦ కష్టంబుతో ఁటికిన్ ।
గంటన్ నివ్వొకసారిఁజూడకయె ♦ మూఁగల్ బోలుచున్ బోవుటల్ ॥ 16

అర్జు— ఏమేమి ! సూతాధముఁ డెంతటిమాటలాడెను.

చారి— దేవా ! కులపువాసనపోవునా ?

కృష్ణ— వారలదివిని యూరకొనిరా ?

చారి— ఊరకొనుటయేనా ! కర్ణుని ప్రాణములు నిల్వకయే పోవును వినుఁడు యిట్టి యసందర్భపుఁ బోటుమాటలీటెల సాటినాట, వానివైపుఁ దిరిగి గురుపుత్రుఁడు చక్కునవాలుఁ జెకికిరోషకషాయితాక్షుఁడై యిట్లు వాక్రుచ్చె "ఓరోరి ! శూరమ్మన్య! అనన్యసామాన్యాభిమన్యు బాణపరంపరాభిఘాతజర్జరీభూత కురుకులనాశన ధౌరేయ యోరి రాధేయా ! కురురాజు చెవిలోఁ జొరఁగవై కొండెములు సెప్పుట నీపనిగాదు. మాపైనీకీర్ష్యయున్న గత్తిఁగట్టి బిట్టరి వైరమ్ము మాయందటి చేతులలోఁ బెరిగిన దాశ్యాసని నభిమన్యునకెఱయిచ్చి బాలునొక్కనిఁజేసి పలువురుగూడి చంపితిమిక దాయనిరైన సిగ్గులేక మీరంతలు చంకలెగురవేయుట చాలదా ! సాయంసంధ్యానుష్ఠాన సమయమాసన్నమాటచేఁ బోవుచున్న మిమ్ముట్టులనుటనీ నీచబుద్ధియే వెల్లడియగుచున్నది. అచ్ఛస్ఫటికముగూడమసియబూసినగాసి జెందునట్లు నీరాజు నీమాటలకుఁ జెవినిచ్చి చెడుచున్నాఁడు. నిన్నుఁ జంపఁ బ్రతిజ్ఞఁగొనిన నర్జునుఁ జూచి నీకుభయముండవలయు. ఇఁకనొకసారిట్లనే ప్రేలితివేని నీతల వ్రక్కలగునని యూరకుండెను.

అర్జు— చారిత్రా ! వాలుఁ జెఱుకునంతటి కోపమంతలోనే చల్లారినది చూచితివా బ్రాహ్మణుల కోపము.

చారి— దేవా ! వానికొక కారణముగూడనుండెను. కృపాచార్యుఁడు పోటుమాటలేలయని కనుసైగఁ జేసెను.

కృష్ణ— దుర్యోధనుఁడు ప్రత్యుత్తరమిచ్చెనా ?

చారి— దేవా ! దుర్యోధనుఁడు కాలమహిమచేఁ గాఁబోలు ఖల్లునఁ గొట్టినట్లు తెపలెనే యూరకుండెను.

అర్జు— తనమిత్రునిదే తప్పు నిగ్రహించియుండఁబోలు.

కృష్ణ— తరువాత ;

చారి— ఇట్లు మెలమెల్లగ యోధులెల్లరు గుడారములు జొచ్చిరి. నేనుప్రశాంత కాలాభీల పుష్కలావర్తఘనాఘన గర్జారవమువోలి క్షేడిత ప్రతిజ్ఞావినస

షులు కౌరవహస్తాలంకృత ధనూవరములు వారిమనోరథములతోడ జాటి క్రింద డొల్లధాత్రీ రాష్ట్రకాంతాగళ విరాజమానమంగళ సూత్రములు పుటుక్కుమని తెగునట్లు మేరువుబోలు నేదునచ్చటినాదముతోఁ గలసి ఘూడభేరీని నాదములతో నొక్కపెట్ట భూమిసప్తకుల పర్వతములు దిర్దిరందిరుగునట్లు వినవచ్చెను. అటుతరువాతఁ గొంతవఱకుఁ గౌరవశిబిరములు పాడిండ్లవలెనే నిశ్శబ్దములైయున్నవి కానియొకత్రుటిలో సైంధవశిబిరంబునఁ బెద్దయేడ్పువినవచ్చినది. అదేమనిచూడ సైంధవుఁడు దేవరవచనములాలించి విలపింపఁదొడంగిన వానితోనాఁడువారును నేడ్వసాగిరి. ఆరోదనము తుదకెల్లరకుఁదెల్లంబయి యుల్లంబుల భేదిల్లమొదలు పెట్టినది. అప్పుడాతఁడు తనకేడుగడయగు దుర్యోధనుఁడిక్కడి వృత్తములవారి వార్తావహులచేఁ బేరోలగంబునమెండుసంతసంబున వినుచుండఁబోయి యనాథాంగనవలెఁబెద్దపెట్టున రోదనము జేయనారంభించెను.

అర్జు— (అబ్బురముతో) ఏమేమి! తరువాత! తరువాత!

చారి— తరువాతనో దేవా! కౌరవయోధవులిది యేమనియచ్చెరువడిచూడ గద్గాద్యాప్తపగణంబురానున్న కష్టముదెలియక చింతింప రారాజాతురమునవగ్గరకు దీసిమందలింప నెట్టకేలకుఁ గనులనుండి భాష్పధారలు కాలువలయి పాఱ గద్గదికముతో సైంధవుండిట్లనియె.

శా॥ ఓనామిత్రవరేణ్యులార! వినుఁడ ♦ య్యానాదుదీనోక్తులన్
నేనేసంగరమందుఁ పాండవులకున్ ♦ నిక్కంపుశత్రుండనో
కానీనస్సైధనంజయుండుపటుసం ♦ గ్రామాంగణంబందు రే
పేనాకంబుజొరంగఁజేయునఁటని ♦ భీతుండనైనిల్చినన్ 17

గీ॥ బ్రతికియుండినబలుసాకు ♦ నతులితముగ
మెసవిబ్రతుకంగవచ్చునీ ♦ వసుధయందు
వరకపిధ్వజుఁడాడిన ♦ పల్కునిజము
గాకయుండునేకృష్ణుండు ♦ గలిగియుండ 18

కావున నాయవి దీనోక్తులని నిరసింపక కరుణార్ద్రహృదయులై నాకుఁబోవ సెలవిచ్చిన నేనిదేప్రాణ సంరక్షణార్థమై నడియడవులఁబడియెదనని వెక్కివెక్కియేడ్వసాగెను.

అర్జు— ఛీ!ఛీ! బాలిశాధమా! కులాచారకుఠార! ఆఁడముండా! మాకులమునకల్లుండవయి మాకును దలవంపులు దెచ్చుచుంటివి. చారిత్రా! యేతచ్ఛరణాగత రక్షణబిరుదాంకుఁడగు సుయోధనహతకుఁడేమని పందలించెనో నుడువుము వినియెదను.

చారి— దేవా! యిట్టియధీరాలాపంబు లాలింపఁగురు కుమారాద్యాప్త వర్గంబుమిగుల వగలఁబొదలిరి. ఇతరసామంతరాజులులోలోనన నవ్వికొనఁదొడంగిరి. గురుకృపాశ్వత్థామాది పాండవపక్షపాతులు దేవరకిది యొక్క శుభసూచకముగా యోచించిరి. అప్పుడు రారాజు కర్తవ్యాంశమాలోచించు వానిఁబోలెనట్టెచిత్తరువుఁబు గణించెను. కొందఱుయోధులు తమకేదిమూఁడునోయనియింటికిఁ జల్లచల్లగజాఱిరి. అంతరాజు తేఱిపాఱఁజూచి సైంధవునితోనిట్లనియె.

గీ॥ పాఱిపోవఁగనీకేటి ♦ భయముబావ!
నరుప్రతాపమోర్వఁగయోధ ♦ వరులులేరె!
శరగురుండయినద్రోణుండు ♦ వరబలాఢ్యుఁ
డైనకర్ణుఁడున్నిప్డు ♦ కానకిడునె? 19

కావున నీవిట్టియధీరాలాపంబులవీఁడి నీవీడుజేరి నీయాడవారలతో సుఖంబుండుము. అనిచెప్పినంత నాతఁడు నన్నుఁజంపుకొననిచ్చయున్నఁ బోనీకుము లేకున్న నన్నువదలుము.. త్రిలోకభీకరానేక సాయకనాయకుఁడైననరుండు పరవానరశేఖర ధ్వజాలంకృత దివ్యస్యందనముపై సుందరవదనారవిందమందు మందహాసముఁదోఁపఁ గోదండోత్తము గాండీవజ్యాటంకార చలద్బ్రహ్మాండుఁడై యంబకపరంపరఁ బర్వుచునురువడింప నిలింపులకన్న మాటయేల సాక్షాన్నిటలాక్షుండెదుర నిలువఁగలుగడనుట నిస్సంశయము. ఈ నాఁడు బాలునిపోరాటములోవలె మాయలుబన్నుటకు మాయలమారికృష్ణుండుండెఁగదా! అట్టివారిఁ దేరిచూచుటకును మనకర్ణాదియోధ బృందములోడకుందురా! కల్ల!కల్ల! నేనీరణమందున్న నాప్రాణములకు నిరాశజేసుక రావలెఁగాని నన్నుఁగాపాడువారుండరు కావున క్షమించి యనుజ్ఞనిమ్మని కాళ్ళపైఁబడెను.

కృష్ణ — అరణ్యమధ్యంబునఁ దనకైన పాట్లిప్పటికి జ్ఞాపకముజూపెఁగాఁబోలు

చారి— తరువాత నో దేవా! రారాజోడకుండమని లేవఁదీసి ద్రోణునియొద్దకుఁ దీసుకొనియేగి వీనినిట్లయిన రక్షింపకతప్పదని కాళ్ళపైఁబడవైచి తానునుబడెను.

అర్జు— ఏమేమి! ఆమహాత్ముఁడేమనెనో!

కృష్ణు— ఈమర్యాదకోడంబడకుండునా?

చారి— దేవా! అప్పుడాతఁడు వారలిద్దరిలేవనెత్తి యక్కునఁజేర్చి యనునయవాక్యంబులఁజెక్కు పక్కాణించి తుదకభయమిచ్చితినని సైంధవునకు ధైర్యము చెప్పి యోదార్చెను అప్పుడాతండట్టకేలకు దృఢపడి యింటికేగెను నేనునిటకు దేవరదర్శనార్థమై యేతెంచితి.

అర్జు— చారిత్రా! చిత్రములు విచిత్రములుగా ముచ్చటించితివి పొమ్ము.

చారి— చిత్తము. (అనినిష్క్రమించును)

కృష్ణు— నేనొకందులకుఁ జింతించుచుంటి

మ॥ కదనంబందున సైంధవున్ జెనకుటల్ • కాకుండినన్ని వెయి
య్యేదోఁ జేయంగలనంచుఁ బల్కితివి; యా • యింపైనవాక్కుల్వినన్
ముదమైవారలు సైంధవున్ రణభువిన్ • బొల్పొప్పరక్షింపఁగా
ముదిపారుంబురికొల్ప వాఁడభయమున్ • మోదంబుతోనిచ్చెఁగా 20

మరియు

గీ॥ మదుసలియటంచు మనమున్న • గదనమందుఁ
గదలమెదలనీయకయె పుణ్రి • క్రొంగఁజేయుఁ
గరుణమైవదలిననిల్వఁ • గలముగాని
యతనిబాణపరంపరన్ • బ్రతుకఁగలమె?॥

అర్జు— (అబ్బురముతో) బావా! మహానుభావ! యెందులకీపిరికి మందు? యిట వినుము.

మ॥ గురుడైనన్ గిరిగర్వభంజకమహా • ఘోరస్వరూపోద్ధత్వరం
దరుఁడైనన్ త్రిపురాసురోద్ధతిహర • చ్చండోగ్రశూలస్ఫుర
త్కరుఁడైనన్ గమలావరుండయినసం • గ్రామంబులోరేపున
న్నరికట్టన్ సమకట్టలేఁడనుటస • త్యంబింకశంకేటికిన్ 21

అదియునుగాక మహాత్మా!

ఉ॥ లోకము లెల్లఁ బుట్టనిడి • లోటొకయింతయు లేక ప్రోచు నీ
ధాకకు మీరువాఁడు గలఁ • డా భువనత్రయమందుఁ జూడఁగా
నాకిఁక నేటిభీతికద • నంబున నానొగ లెక్క. నీ వెయ
స్తోకరయంబునన్ రథముఁ • దోలుచుఁ బోవఁగ దేవకీసుతా॥ 22

కావున భవదాజ్ఞానుసరణ నమ్రశిరుండనైన నాకిఁక బిరికిమందుఁ బోయకుము

కృష్ణు— ఔనానది యెఱుంగకపోలేదు. కాని నీవిప్పుడు శుచివై పశుపతినారాధించుము.

అర్జు— ఏటికి బావా!

కృష్ణు— ఏటికన నేటికి నామాటఁ బోటుపోనియ్యక యెందులకో ముందు ముచ్చటించెద గాని యయ్యార్త త్రాణపరాయణుండగు శంకరు నారాధించుము.

అర్జు— మహాప్రసాదము. (పద్మాసనుఁడయి చిన్ముద్రపట్టి)
జయజయ శ్రీమద్ధరణీధర కన్యామానసాబ్జభృంగా! యుత్తుంగమాతంగవిభంగా! భసితావృతాంగ! తాండవశైలీసంగా! లీలాధృతకురంగ! మాంపాహి! మాంపాహి! మాంరక్ష (అనినిమీలితలోచనుఁడగును)

కృష్ణు— (తనలో) ఇప్పుడే యితనినంబరమార్గమునఁ గైలాసమునకుఁ గొంపోవుదుఁ గాక

అర్జు— (నిమీలితలోచనుఁడై)

క॥ హరుఁడవు మదీయపాతక
హరుఁడవు సకలభువికంట • కాచారకసం
హరుఁడవు నజ్ఞానాంధమి
హిరుఁడవు కావఁగదె నన్ను • నెంతయుఁ గృపతో॥ 23

(తోడనే కృష్ణుఁడు వానిఁబట్టుకొని యాకాశమున కెగురును యవనిక జారును)

ఇది తృతీయాంకము.

ఓమ్.

శుభమస్తు.

సైంధవార్జునము.

చతుర్థాంకము.

ప్రవేశము—కౌరవశిబిరప్రాంతము ప్రవేశము—కౌరవభటులు

భటుఁడు—(పండుకొనియుండి)ఏదియెట్లున్నను భూభారము తగ్గింపఁ బడుటయే యీ వెఱ్ఱిగొల్లనికి నా కేనికి నుద్దేశమైయుండును. పోనిమ్ము నాకేల యీబాధ; రాత్రియంతయు నేప్పులు పెడబొబ్బలచే నిద్రఁబట్టలేదు. (ఆవులించి)విధ వనిద్ర మఱల మొదలుపెట్టినది: నిద్రపోవుదునా?

2వ భటుఁడు-(ప్రవేశించి) వాని యదృష్టమే యదృష్టము. దరిద్రుఁడు తలఁ గడిగికొనఁబోవ వడిగండ్లువాన యనునట్లు మనవారెంత గింజుకొనినను పెద్దమ్మ నెత్తిపైఁ ద్రొక్కుచునేయున్నది. (పరికించి) బావా! బావా!

1వ భటుఁడు-(నిద్రనభినయించుచు) ఛీ! ఛీ! నన్నుఁబిలువకు నేను నిద్రఁబోవుచుంటిని

2వ భటుఁడు- బావా! నీనిద్రకు గుఱ్ఱులేదేమి?

1వ భటుఁడు-గుఱ్ఱుండుటకు నాదియంత మెలకువ నిద్రగాదు.

2వ భ—మాట్లాడుచు నిద్రించుట నీకొక్కనికే కాఁబోలునేమి?

1వ భ—ఇప్పుడు నేను మాట్లాడుచున్నా ననుకొనుచున్నావా?

2వ భ—ఇంతకన్నవిరుద్ధముగా నెట్లయిన నెప్పుడైన మాట్లాడఁ గలవా?

1వ భ—నీవంటివారు వచ్చినప్పుడే!

2వ భ—ఎంతసేపటినుండి యీనిద్ర?

1వ భ—నాకు మెలకువ వచ్చినప్పటినుండియును.

2వ భ—ఈవికటముల కేమిగాని నిన్నటి రాత్రి నర్జునుఁడు కైలాసమేగినాఁడఁట విన్నావా!

1వ భ—(తటాలున లేచి) నారాయణ! జబ్బేమిటి? చెప్పు! చెప్పు! శైవమతస్థుఁడు గనుకనా కైలాసమేగెనంటివి. ఎంతపనిజరిగినది! కృష్ణుఁడుగూడ వెళ్ళినాఁడా

2వ భ—ఏడిచినట్లేయున్నది నీయొకసక్కెములు. తుదవరకు విని మఱియేద్వ్యము కృష్ణుఁడును వెళ్లినాఁడు.

1వ భ—నారాయణ! మొత్తుకున్నట్లె యున్నది! చావు కబురు సందిగ్ధముగాఁ జెప్పఁ గూడదని యెఱుఁగవా? నిన్నరాత్రి నెవరెవరేగినారో చెప్పుము.

2వ భ—చావుకబురెక్కడిదిక్కడ?

1వ భ—ఇప్పుడు చావకుండఁ గైలాసమేగినవారెవరు?

2వ భ—కృష్ణార్జునులు.

1వ భ—సరి! సరి! కైలాసమేగి?

2వ భ—అచ్చట శంకరు దర్శించి పాశుపతాస్త్రము సంపాదించెనఁట

1వ భ—అప్పుడే నీకెట్లు తెలిసినదిరా?

2వ భ—నీవలె నిప్పటివఱకు నిద్రఁబోయిన నాకునుఁ దెలియక పోవును.

1వ భ—అయిన నిప్పుడు చుక్కపొడిచినదా?

2వ భ—చుక్కపొడుచుటయేగాదు సూర్యకిరణములు నీప్రక్కఁజొడుచుటకు సిద్ధము గానున్నవి. చూడుమటు.

సీ॥ పాంథజనులనెల్లఁ ♦ బట్టుక బాధించి
బాధించిపోయెనా ♦ పంచశరుఁడు
తతవియోగానల ♦ తప్తముల్ కోకముల్
గలసితావంతలఁ ♦ దలఁచుకొనియెఁ
జంద్రకిరణజాల ♦ సక్తలై స్రవియించు
విధుమణుల్ దప్పితను ♦ విడువఁబోడఁగాఁ
గుక్కుటంబులునిండ ♦ నెక్కిరెక్కలవిచ్చి
కుక్కురో కోయంచుఁ ♦ గూతలిడియెఁ

గీ॥ బరిసరారణ్య బహువిధ ♦ ఫలకుసుమ వ . . .
రిమిళలహరీసమేతవా ♦ తమతులగతి
వీవఁదొడఁగె వృక్షములపై ♦ విచ్చలవిడిఁ
బక్షిజాతంబు లేఁగెఁబ్రి ♦ భాతవేళ॥

1వ భ—(లేచి యావలించి) బావా! నీవర్ణనలో నానిప్రసంగతి నేమియుఁ జెప్పితి కావేమి.

2వ భ—నీవింకముందుందువో లేదోయని.

1వ భ—నీతోఁగూడఁ గృష్ణునివలె వత్తుననికొంటివా?

2వ భ—నాతోవచ్చిన నీవు లేకపోవుదువను జింతయేలేకపోవును.

1వ భ—నిన్నటిదారి తప్పెనాయేమి?

2వ భ—తప్పదా? నిన్న నభిమన్యుఁడీవేళ నర్జునుఁడును

1వ భ—చచ్చుటకా?

2వ భ—కాదు! కాదు. మనలఁజంపుటకు! రారమ్ము పోవుదము ఉన్నవాల్గుగడియలు. జొన్నాము బిడ్డలఁ జూచుకొన్నమంచిది.

1వ భ—జౌనౌను నిన్నటి నాబ్రతుకు బ్రతుకుగాదు యీనాఁడు తప్పించుకొని వచ్చినబ్రతుకు బ్రతుకు

2వ భ—ఈనాఁడు బ్రతుకు మనము ముందుఁ దరువాత సైంధవుడునుజముపురమునందే

1వ భ—అంత నిశ్చయము మనకేల (పరికించి) అల్లదిగో చూడు మప్పుడే మన మునలి సైన్యములను గుడికి మేకపోతులఁ దోలునట్లు తోలుచున్నాఁడు

2వ భ—అల్లదిగో జూడుమటువైపు పాండవసైన్య మురువడించి పాలకడలి లాగున మూగుచున్నది. మునుముందదిగో మనపాలిటి మృత్యురథము.

1వ భ— రారమ్మిక నిదనున్న మాటపనికిరాదు.

(నిష్క్రమింతురు)

(వెంటనే కృష్ణార్జునసాత్యకు లేకరథముపైఁ బ్రవేశింతురు)

కృష్ణ—కన్నా! సాత్యకీ! ఎందులకీ వృథాకాలక్షేపము పోయియా ధర్మరాజ రక్షణార్థమై మీరందఱు నిలుండు.

అర్జు— సాత్యకీ!

ఉ॥ ద్రోణుఁడు నాడినట్టిపటు • రోషపుబ్రతిజ్ఞలవింటివే కదా
మానక మీరలందఱును • మానవనాథునిఁగాచికోవలెన్
నేనొకఁడైతినంచు మది • నీవిఁకఁజింతఁగొనంగఁబోకు నా
బాణపరంపరల్ తగులఁ • బాఱకనిల్తురె వారు సాత్యకీ॥ 2

సాత్యకి—మహానుభావ! బావ

గీ॥ దేవతలకైన నిన్నాజిఁ • దేఱిచూడ
రాదటన్నఁ బిన్నలగు నీ • రలకువశమె?
యైననీప్రతిజ్ఞలఁ జూచి • నేనొకింత
కాలు నిల్వకయుంటినీ • కదనమందు 3

ఇచ్చట రాజుఁగాపాడుట కంటివా?

గీ॥ శత్రుభీకరుండౌ వాయు • పుత్రుఁడుండఁ
దక్కఁగలయోధయూధంబుఁ • బిక్కటిల్ల
ద్రోణునకు మారకగ్రహ • మైన ద్రుపద
సుతుఁడెనిల్వ భయముదర్మ • జునకదేల? 4
కావున నామనవిఁ జెల్లించి

అర్జు— (అర్ధోక్తియందే)

గీ॥ నాదుసంరక్షణార్థమీ • యాదిపురుషుఁ
డైన నారాయణుండుండ • నడల నేల?
అదియుఁగాక యుధిష్ఠిరు • నంతవాని
రక్షణమెకాక యితరక • ర్తవ్యమేది? 5

కృష్ణ— సాత్యకీ! సందేహమేటికి నీవుపోయి యచ్చటనేయుండుము.

అర్జు— నారక్షణముకన్న ధర్మజునిఁగాపాడుటయే ముఖ్యముకదా? నేనిక్కడలేని లోటు నీవుండినఁదీరును కాన వేవేగపోయి మీరందఱుమందరణ వ్యాపారపారీణులై కౌరవసైన్య పారావారమునకుఁ గట్టలైనిలుఁడు.

(అంతఁ దెరలో)

శా॥ ఏఁడీయర్జునుఁడేడీకృష్ణుఁడిటురాఁ • డేలా సమీరాత్మజుం
డేఁడీసాత్యకి వీరలందఱిపుడెం • దెందుండిరో చూడమా

తోడన్ సంగరమందుఁ బోరెదరో లే • దో వేళయున్ మీఱెఱపి
రాడంగాఁగలరెన్నొ భీరములఁగా • ర్యంబింత కాలేదుగా॥

(తోడనే రణభేరి మ్రోఁగును)

కృష్ణ— సాత్యకీ ! త్వరపడుము. త్వరపడుము చూడుమా దుశ్శాసనుఁడెట్లు కొ్రవ్విక్కి కుక్క మొఱఁగునట్లు పేరిలుచు రణభేరి మ్రోఁగించుచున్నాఁడో !

సాత్య— చిత్తము. అర్జునా ! సెలవా !

అర్జు— వేవేగ మేగుము.

సాత్యకి:—చిత్తము. (నిష్క్రమించును)

(తెరలో)

పంచచామరము.

అరే ! దుష్టదుశ్శాస • నా ! యేమియుంటే !
దురంబందు నిన్నుగ్ర • ద్రింగంగఁ జేతుగ్
దిరంబైన గదాదండ • తీవ్రహతిన్ గా
వరంబింకఁగానీదు • ప్రాణాలఁజీల్చుగ్ ॥ 7

(రణభేరీ మ్రోఁగును)

కృష్ణ— కనుఁగొనుమా ! భీమసేనుఁ డప్పుడె దుశ్శాసనుపైఁ బడియె

అర్జు— (పరికించి) చూడుబావా ! యీబ్రాహ్మణునివ్యూహనిర్మాణచాకచక్యము.

మ॥ శకటవ్యూహముఁ బన్నిమధ్యమునన • బ్జంబొందు నిర్మించిదా !
నికిలోఁగాఁ గురురాజ సైంధవబలా • నీకంబులన్ నిల్పిపా
నికి సూచీవిధ మొప్ప సైన్యమునుబ • న్నించెన్ బలోపేతుఁడై
శకటంపున్ మొనముందునిల్చెగురుఁ డా • శ్చర్యంబుదాకొల్పుచుక్ ॥ 8

కృష్ణ— పార్థా ! చూచితివా ! యీదుశ్శాసనుఁడు బ్రాహ్మణుఁడు చెప్పినచొప్పుననే విందునాయుమ మొండిగర్వముచే వ్యూహములో నుండక యిగతు మన భీమునిచేఁ జావమోదింపఁ బడుచున్నాఁడు.

అర్జు— అందువలననా ! తీవ్రముగానుండవలసిన ద్రోణుఁడు నాఁకంటికి నేఁడు జబిల్లికంటెను జల్లఁగానున్నాఁడు.

కృష్ణ— అట్లుండుట యతని ప్రసన్నతచేఁ గాదు నీసంకల్పసిద్ధిచేత !

అర్జు— అట్లెట్లగును. నీప్రసాదముచేతనే యనుకొనెదను. మాటలకేమి లెమ్ము సుజ్ఞాను లపగ్గముల సడలవిడిచి వడివడిఁ బోనిమ్ము.

కృష్ణ—నీచిత్తమువచ్చినట్లే ! [అనిరథమువడిగాఁ బోవుటసూచించి] చూడుమిదే యుద్ధభూమి.

అర్జు— అస్త్రదాగమన సూచకముగాఁ దేవదత్తమును బూరింతువా !

కృష్ణ— ధనంజయా!

గీ॥ నిక్కముగ నీదు గాండీవ • మెక్కువెట్టి
గుణము సారించి బాణముల్ • గ్రుమ్మరింప
దేవదత్తధ్వనికి ముందుఁ • దెలుపు నవియె
పార్థుఁడు సుఁడీ మమ్ముఁ జంపెఁ • బదిలమనుచు॥ 9

అర్జు— నీయభీష్టమే తీర్చెదను (అని బాణములేయ వానిని అడుచుదూరముగ ద్రోణుఁడు ప్రవేశించును.)

కృష్ణ— అర్జునా !

గీ॥ యజ్ఞవేదికా ధ్వజమెంతొ • యందమొంద
ధళధళాయత ధౌతవ • స్త్రము ధరించి
వరశరాసనమాశుగ • వర్షమాన
దురమునసలుపంగఁ బరతెంచె • శరగురుండు॥ 10

అర్జు— బావా ! వేవేగ మాతని సమీపింపఁజేయుము.

కృష్ణ— సరె. (అని యట్లు చేయును)

ద్రోణు—(సమీపించి) అర్జునా !

చ॥ అతులితసంగరాంగణము • నందు నిలింపులకింపు నింపన
న్నతిభుజ శౌర్యసంపదల • నందిజయించుమి దే ధనంజయా!

ర్జు— (అర్థోక్తి యందే)
పితరులఁ బోలి దీవనలుఁ • బ్రీతి మెయిన్ సలుపంగ నేఁ బరా
జితరిపుజాలుడౌటలిఁకఁ • జిత్రిము లౌనె ధనుర్గురూత్తమా!

ద్రోణా— ఆఖండల నందనా ! నాదీవనలను మాటయేల ? నరసురాసురాజేయుఁ డవగుమనినిన్నుఁబెద్దయుం బ్రొద్దు గారవించిన గంగాధరుండెవ్వఁడు నీ ప్రాపైయుండుటయేకాక.

మ॥ త్రిజగద్వంద్యుఁడు రక్షకుండురవిరా • త్రినాథ నేత్రుండు భ
క్తజనానందకరుండు విష్ణుఁడగునీ • ధాత్రీ ధవుండెప్డు నీ ;
భుజమైనట్టిలి ప్రీతి పెంపువర • ధంబుల్ దోలఁగావచ్చెనో ।
విజయా ! దీవనలేల ? వేఱొకణప్పు • ద్వ్యాకార్యసంపత్తికై ॥ 12

కృష్ణ— ఏదియెట్లున్నను గుర్వాశీర్వాదము సర్వారిష్టహరంబేకదా ! గావునఁ దమప్రియశిష్యు మన్నింపవేఁడుచున్నాను.

ద్రోణా— కృష్ణా !

మ॥ మనపార్థుండనినట్లు తండ్రినిబలెన్ • మన్నింపఁగాఁగంటి నే ।
నునువానిన్ దయతోడనట్టులనె నూ • నుల్ బోలెవీక్షింతునై ।
ననుదుష్పాలవశంబునన్ రణమున • న్నాహంబయెన్ గృష్ణ ! దా
నిని భంగంబోనరింపకుండఁగనె మ • న్నింతున్ దయన్ బార్థునిన్ ॥ 13

అర్జు— మహాత్మా ! శరగురుప్రవరా !

గీ॥ దేవదేవుబోలిన మీదు • దీవనలను ।
బడయుటే చాలువేఱుగ • మన్న నేల ? ।
వల్లకై వచ్చియుంటిదా • చకయొమీరు ।
రణమొనర్పఁగ సెలవిండు • రయముతోడ ॥ 14

ద్రోణా— (వికటముగా) కిరీటీ !

గీ॥ కదనమారంభమైనట్లు • కనుఁగొనంగ ।
మనదుంధుభీనినాదంబు • వినఁగఁబడదె ? ।
సవ్యమైయున్న శ్రీధనువుద్భ • శ్యంబుకాదె ? ।
యింక నేటికి సెలవులో • యింగితజ్ఞ ॥ 15

కావున వేవేగరారమ్మిదే బాణములు వదలుచున్నాను.

(బాణమువేయును)

అర్జు— (దానిఖండించుచు) మహానుభావా !

గీ॥ మీవలన నేర్చినచదువు • మెదలుచున్న ।
సమరధర్మంబుభంగింప • సాహసింప ;।
నెవరొ చెప్పఁ గొఱకికింత • సేనసిద్ధిఁ ।
గొలికయత్నింపసుండె స • ద్గురువరేణ్య ! ॥ 16

ద్రోణు— (తనలో) హా ! హా ! నిన్నటి నాకార్యము బాగుగనెత్తి పొడుచుచున్నాఁడు. ఏమియనుటకును నోరాడకున్నది. లోనికిఁబోనిత్తుమన్న రణధర్మవిరోధ మొకటియే గాక రాజాజ్ఞకుఁ బ్రబలవిరోధుఁడనౌదును కానిమ్ము కృష్ణుఁడుండఁగదా యేదియో యొక యుపాయమాలోచింపకపోవునా ? (ప్రకాశముగా) అర్జునా నావలన నేర్చిన విద్యయే కాన నాకప్పఁజెప్పుము నన్నోడించఁగాని నిన్నొక్కయడుగుఁ గదలనీయను.

(బాణము లేయును)

అర్జు— మహాత్మా ! తమయభీష్టమే తీర్చెదను.

కృష్ణు— (రహస్యముగా) ఏటికీవెఱ్ఱి !

గీ॥ మసలిబాపనితోడనీ • యసమసమర ।
కేళిసల్పుచుంటివికాని • కేవలంబు ।
ధీసమానారి సైన్యంపుఁ • దెంపుఁగనవు ।
యెఱుగుదును నాజిసీరుని • నెట్లువిడుతు ? ॥ 17

అర్జు—

కృష్ణు— ప్రసన్నవాక్యము లాడించుచుండుమేను రథముఁ బ్రదక్షిణమిషలోనికిఁ బోనిత్తును.

అర్జు— పెలుచు మాటలకుఁ దరువాతం బ్రసన్న వాక్యములేల ! సుముష్ట మువచ్చి రథము దోలుము నాయిష్టము వచ్చినట్లు బోరెదను.

ద్రోణ— అర్జునా ? యూరకొంటివేల బాణములేవిరావేమి ?

అర్జు— మహాత్మా ! తామశరంబులేసిన నేనేయుదు.

కృష్ణు— (తనలో) ఇదేసమయము. (ప్రకాశముగా) గురుప్రవరా !

సీ॥ తల్లిదండ్రులకన్నమ • మ్మెల్లవేళ ।
లందు సాకినమీకిదే • వందనములు ।
(అర్జునపైఁ బ్రేరిగి) అర్జునా మనమాయన • కరదమొక్క ।
యన్ బ్రదక్షిణమునుజేయ • కేగఁదగునె ? ॥

(అని రథము నతివేగముగాఁ బ్రదక్షిణము జేసి లోపలికేగును)

ద్రోణు— (చిఱునవ్వుతో) ఆఁ ! ఆఁ ! కృష్ణా ! మాయకాఁడా ! ప్రదక్షిణమిషచే లోనికిఁబోయిన వదలుదుననుకొంటివా ? వెనువెంటనే నీవీఁపు వ్రక్కలు జేయనా ?

(అని వెనువెంటనే పోవును)

(తోడనే యంబర మార్గమునుండి దిగి సౌగంధుఁడు ప్రవేశించును)

సౌగ— ఆహా ! కృష్ణుని చాకచక్యము ! ఒకలిప్తలో రథము లోనికిఁ బోవునట్లు చేసెను. (పరికించి) అయ్యయ్యో ! ద్రోణుఁడును వెంటనంటి యెల్లరుము చున్నాఁడో ?

సౌరభ— (ప్రవేశించి) అన్నయ్యా ! చూడుమా యర్జునుని వెనుకవచ్చెడి ద్రోణప్రయుక్త బాణపరంపరం గత్తిరించి ముందురవడించుచున్న సైన్యమును జించి చెండాడుచుఁ గృష్ణునకు దారిఁ జేయుచున్నాఁడో ?

సౌగ— చూడు చూడు సౌరభా ! పాపము కృష్ణార్జునులు కుంభసంభవుని క్రూరనారాచములు వక్షము దూరనొకింత సోలిమఱలతేచిరి.

సౌర— అగునగు నన్నయ్యా ! కాని యీపారుని చలమేచలము. (పరికించి) అయ్యో దాఁటిపోయిరి.

సౌగం— అబ్బబ్బ ! యీద్రోణుని మొగముఁ జూడుము ఖిన్నతవహించి యెట్లు ముకుళించినదో.

సౌర— అన్నయ్యా ! యీచతురంగముల పాట్లెట్లుండెనో కాంచుము.

సీ॥ కులిశధారాహతిఁ ◆ గూలుధరాధర
పంక్తియో యనఁగ ద్వి ◆ పప్రకరము !
పెనుగాలితాకుచే ◆ విఱుగుధారాధర
రాజి నానుద్భట ◆ రథచయంబు !
లింద్రజాలికుకోల ◆ నిట్లన్నమాయమౌ !
వస్తువో యనఁగన ◆ శ్వనికరంబు
గాలివానలఁగూలు ◆ కదళికావృక్షసం
తతులనంగఁ జనుప ◆ దాతిసమితి

గీ॥ నరసురాసురాభంగమై • వట్టిగాండి
వప్రముక్త ప్రచండాశు • గప్రకాండ
హతినిగతులు దప్పిక్షితికిఁ • జతికిలంబడి
మాయమైపోయెనురణ • మహినిఁజూడ ॥ 19

సౌర— మనమాసేనపతిభోజుఁ గాంచనేలేము. కృతవర్మ యర్జును నడ్డగచ్చెఁ గాఁబోలు దనరథముపైఁ జచ్చియుఁ జావనిపీనుంగు భాతిఁ పడియున్నాఁడు (పరికించి) అగ్రజా ! చూడు మామిత్రుని పాటుఁజూచి సహించలేక కృష్ణార్జునులఁ బొదివిపమనగు ప్రదరములవదల మొదలిడిన భోజపతిని.

సౌగం— అనుజా ! పాపమాయర్జునుఁడు బంధువని యూరక బాణపరంపరసహించి వంచనఁజేయు చుండనున్నాఁడు.

సౌర— అగ్రజా ! వినుమేవో కృష్ణుఁడు వాక్రుచ్చుచున్నాఁడు.

(తెరలో)

గీ॥ బంధువంచునుదయఁజూడ • బవరమందుఁ
బనులుసాగఁగాఁగలవె • యో పార్థివేంద్ర?
శత్రువులఁజేరియున్న భో • జపతియిపుడు
తలఁదలఁగఁగాఁబడఁదగున • తండ్రెసుమ్ము !॥ 20

సౌగం— అరరే ! కృష్ణుఁడిట్లు చెప్పెనోలేదోకాని తదుత్తరక్షణమందె భోజపతియుఁ ఖాంభోజముగాఁజుఁబారి ఖండితభూజమట్ల తేజముతప్పి రథముపయినుండి పడియె.

(తెరలో)

గీ॥ పిచ్చుకలపైని బ్రహ్మాస్త్ర • మచ్చుపడఁగ
నెత్తినట్లు కాసునుజేయ • వివరణీప
సమితితోసమరముఁజేసి • జాగుసేయ
సమయమేయిది సైంధవుఁ • జంపవలదె ? ॥ 21

సౌర— అన్నయ్యా ! కృష్ణుఁడిట్లని తనరథచోదకసామర్థ్యముఁ జూపుచున్నాఁడు ఇఁకనీవీరునడ్డువారులేరు సుమా ? (పరికించి) శ్రుతాయుధ ప్రముఖమహారథకులు బలములతో నురవడించిరి చూచితివా పిరివిలవ నేదయువఁ గార్యమౌనా ?

సాగ— ఉండెడిదేమిటి

గీ॥ మనమనుకొనుటయేతడ ♦ వశంగనయ్యెం
గానియింతగానరునిపైం ♦ గాలుంద్రవ్వ
రథగజాశ్వపదాతులు ♦ రణధరణిని
బాణజాలంబులోనన ♦ లీనమైరి ॥ 22

సార— పాపమీ సైన్యమంతయు రక్తసముద్రమందు మునిగితేలుచున్నది కాని యొక్కరుండును నిలువరింపలేకపోయెంగదా ? అగ్రజా ! సైంధవవతాక మేమయినం గాన్పించుచున్నదా !

సాగం— కాన్పించకేమి ? దూరముగానున్నది.

సార— అగ్రజా ! దుర్యోధనుండేలకో మొనవయిపునకుం బోవుచున్నాండు.

సాగం— ద్రోణాచార్యునితో మంతనములేమో కాంతుమురమ్ము.

(నిష్క్రమణము)

2 వ రంగము.

[ప్రదేశము.] రణభూమి — [ప్రవేశము] ద్రోణుండు విగతరథుండై

ద్రోణుండు (తనలో) ఆహా ! యీపాండవసైన్యము

ఉ॥ బాణపరంపరాశతమ ♦ పారముగాబరపించిరక్తపున్
సోనలువేమరుక్కురియ ♦ సొక్కుచు సోలంగంజేసినన్ రణ
స్థానమువీండకింతయును ♦ దాధృతితోసికతంపుం బాఱితరల్
పోనియటుల్ నసుక్కగవియం ♦ బోరొగిభోరని తారసిల్లంగా ॥ 23

ఎన్నిమారులు నిలువరించినను సైంధవుని ప్రాణములాగుంటాగుం గనంబడదు ధనుంజయుండప్పుడె మూలబలము జీరినట్లుగానవయ్యె పోనిమ్ము ఎవరి కర్మము వారిది నాయెపినంత పట్టు సమరధర్మ మారడివుచ్చకయేన దుతును. తరువాత దైవవశము ఆదైవమనంగా నెవ్వండు ? దేవకీనందనుండగు గోవిందుండే (పరికించి) అదేమి రారాజు దుస్తేజుండైయాజివదలి నాజతనం బునకు రోజుచునె తెంచుచున్నాండు మోమునుజూడరోష కషాయితమయి యొప్పుచున్నది. ఏమిమూడునోకదా ?

దుర్యో— (ప్రవేశించితనలో)

గీ॥ ఏదియైనసంఘత్వముఁ • దేవుఁడెందుఁ
దలకొకనిపెత్తనంబైన • పద్ధమగును
కట్టఁగట్టిన చీపురు • చిట్టిపుడుక
లట్టివిఱుఁగునబ్రె • యత్నమందుఁ గాక॥ 24

(ప్రకాశముగా) కుంభసంభవా! నమస్కారము.

ద్రోణు— రాజరాజా? ఇష్టప్రాప్తిరస్తు.

దుర్యో— (వికటముగా)

గీ॥ తమరివంటియోధులురణ • ధరణియందు
మెలఁగనిష్టములకులోటు • కలుగఁగలదె

ద్రోణు— ఏమియిట్టులవికటంబు • లెసఁగుచుంటి
వెట్టిలోటులుయోధుల • కిపుడుగలిగె?॥ 25

దుర్యో— మహానుభావా! లోటేమున్నది

గీ॥ కప్పయెలుఁగుపాములు తేనెఁ • గప్పఁబడిన
కత్తులీరణమునఁదిరు • గంగఁగంటి
నందుముఖ్యుఁడవీవైతి • వనఁగలానె?
యెంతచెడినశిష్యుండనై • యేడ్వఁబట్టి॥ 26

ద్రోణు— ఏమేమి? సుయోధనా! నీవేనాయిప్పుడు మాట్లాడుచున్నది? జయము కావలసినవాఁడవేనా నీవు? నాయందుగురుత్వమున్నదా నీకు? ఏమంటి వేమంటివి? (కప్పయెలుఁగు ...... పూర్వోక్తపద్యమునుజదివి)నిదియేనా? నీ తెలివికిచాలసంతసించితిని.

గీ॥ కొండెములుజెప్పుదుష్టక • ర్ణుండొకండు
మక్కరతగల్గునీదుత • మ్ముండొకండు
నీకులమునకునాశంబు • నిక్కముగను
దేసమర్థులైనమ్రు • డిట్టిదేల?॥ 27

దుర్యో— (కోపముతో)

ఉ॥ చాలునుజాలునింకమఱి • జాలియొకింతయులేకయంగభూ
పాలునిదిట్టఁజొచ్చితివి • పాపమటంచుఁ దలంచకేనరుం

డాలము సేయఁబోవఁ బ్రియ ♦ మైమొనడాఁటఁగనిచ్చితౌర ! పా
ల్మాలికఁజేసి సైంధవుని ♦ మాకిఁకదక్కఁగ నియ్యవయ్యయో ! ॥ 28

ద్రోణ— దుర్యోధనా ! బాగుగా వాఁగితివి.

చ॥ అగునగు నేనె నీకిచట ♦ నంతయు మోసము పెక్కుఁ జేసిన
ట్లగపడుచుంటవింతలగు ♦ నా మును ద్రుపదాత్మజాంగనన్
నగఁబొగులంగఁజేయు తెగు ♦ వక్ నినుఁజుట్టుకయున్నవన్నెఁగా
వఁగఁదరమా ఖలాత్ములను ♦ బారుఁడ నొంక పెద్దనాయిటన్ ॥ 29

నీనీచబుద్ధి బోనిచ్చుకొంటివిగావు నాయథాశక్తి వినియోగించి నరు నిలువరింపఁ జాలకున్నను వాని సహాయము నర్పఁబోవు నీపాండవులనాటంకపఱచు నాపై నీవీయపవాదము వేయ సాహసించితివే ! సైంధవుఁగాపాడుకొనుట కైయేకదా నీయాప్తవర్గముతో సమగ్రముగానిల్చి నన్నొక్కని నీమొన నేడువమనిరి. కాని ! కానీ ! కృతఘ్నులకుఁ జేయునుపకారమును కొనెదను. కొండెముల ముండకొడుకగు కర్ణుండుండెఁగదా ! నామాటయేటికి వాఁడుండువఱకు నీమొండిబుద్ధి యిట్లనేయుండును.

దుర్యో—(అర్ధోక్తియందే)

ఉ॥ కొండెము కొండెమంచుఁగడు ♦ క్రూరముగావచియించెదేలనీ
ఖండనధర్మమొక్కఁటతి ♦ బాగుగఁగాంచుమి నిన్నకేయి నే
నుండఁగ నేటిభీతియని ♦ యూరక సైంధవుఁజంపనుంటివా
రుండవొ నీవుమాగణగు ♦ రుండవొ మాకిటమారకుండవో ? ॥ 30

ద్రోణ— సెహభాష్ ! చెప్పుదెబ్బ గొట్టితివి. నీవనినట్లు నేనిప్పుడే కాదు పాఱఁజఁ
గాక పోవుట !

సీ॥ గాలిచూలికివీరు ♦ గరళంబుఁబెట్టఁజూ
చిననాటనుండి బ్రా ♦ హ్మణుఁడఁగాను
లాక్షాగృహదహన ♦ మీక్షించిలజ్జతో
నొరగుదినమె ధరా ♦ మరుఁడఁగాను
కపటంపుజూదంబుఁ ♦ గాంచియూరకయున్న
దోజునుండియును బా ♦ రుండఁగాను

పాంచాలిమానంబు ♦ భంగించుమిముఁజంపఁ
దివురనినాఁడె నే ♦ ద్విజుఁడఁగాను
గీ॥ సూనృతాలాపులగుపాండు ♦ సూనులందుఁ
జేరకేయధర్మ్యులగుమీ ♦ వారిఁజేరి
బ్రాహ్మణత్వముఁజెఱచిదౌ ♦ ర్భాగ్యుఁడైతిఁ
గాననేటికిదూషింప ♦ మానవేంద్ర'॥ 13

ఛీ ఛీ ! నీబుద్ధి తెలియవచ్చినది. చచ్చిచెడి నేనిచ్చటఁ బొరిపొచ్చెము లేక యీపాండవుల నిలువరించుచుండ నదియంతయుఁ బోయినదేమి ? ఇఁక నేదియో మూఁడుననియెంచి నామీఁద నీలాపనింద న్యాయముగా నున్నదియా ? గదాయుద్ధపారీణుఁడవని పెద్దబిరుదుఁ దగిలించుకొన్న నీవును బాణవిద్యాకౌశలుండని పేరుపొందితి ననుకొనుచున్న నీనెచ్చెలి కర్ణుండును నర్జునుని నిలువరింపరాదా ? ముసలిబాపని నేనొక్కఁడ నేనా నీకు దొరికితిని. పడుచుతనపు గర్వముచే మిట్టిపడుచున్న నీతమ్ములేమైరి నీముద్దుల మేనమామ రాజ్యమంతయు బహున్యాయముగా నార్జించి యీవాలచుద్దంజేసి నీకర్పించిన మహాత్ముఁ డిప్పుడేమేనియు సహాయముచేయలేక పోయినాఁడా యీశకునిగాఁడు. పోపొమ్ము యిట్టి యసందర్భపు వాక్కుల వక్కాణింపక బుద్ధి తెచ్చుకొనుము.

దుర్యో— మహాత్మా ! (పశ్చాత్తాపముతో)
గీ॥ తమసెలవురీతినడువను ♦ త్తమముగాదె ?
కార్యశూరతనాతువా ♦ క్యముల లెక్క
గొనకపుత్రునివలెఁజూచి ♦ ననుక్షమించి
పోవసెలవిండుదీవించి ♦ పోరిలోకి ॥ 32

మఱియు నాచార్యవర్యా !
క॥ తృటిలో సైన్యమునంతయుఁ
బటుబాణప్రహతిఁగలఁచు ♦ పార్థుఁగనినే
నటునిలువలేకపల్కితిఁ
గటువాక్యంబుల క్షమించి ♦ కావుమినన్నున్ ! 33
(అనికాళ్లపైఁబడును]

ద్రోణు— [లేవఁదీసి ప్రసన్నుఁడై] లే లెమ్ము ! రాజా ! నీవు నలవాయశ్వత్థామ యు నొకటియే కాని వేఱుగాదు. నీపల్కుల కాఁవంతయుఁ జింతలేదు. నేనొక కవచమిచ్చెద దీనిఁ దొడిగితివా నిన్నెవరుఁ జయింపలేరు, దానితో నిప్పుడపోయియర్జును నెదురించుము పొమ్ము నేనిక్కడ జాగరూకుఁడనై యుండవలెను. [అనికవచమిచ్చును]

దుర్యో— [తీసికొని] గురూత్తమా ! సెలవా ?

ద్రోణ— సరే ! పొమ్ము.

నిష్క్రమింతురు.

౩ వ రంగము.

ప్రదేశము-రణభూమియందు ప్రవేశము-కృష్ణార్జునులు రథారూఢులై

కృష్ణు— అర్జునా !

గీ॥ ప్రొద్దుహొడిచినప్పటినుండి • పోరుసలుపు
చుంటి మెుక్కరీతివిసుగు • నొందకహహ !
యేమిచెప్పుదు నశ్వంబు • లెంతమాత్రి
మైననడుపుకున్న వలుగుల్ • మోసనంట ॥ 34

సైంధవుఁడుఁజాల దూరములోఁ గాన్పించుచున్నాఁడు నీవైనను వెగి రింపుజేసి ముందునకు సాగకుంటివి.. ప్రొద్దునుజాల వ్రాలినది.. నాకు నేమియుఁ దోఁచకున్నది.

అర్జు— ఏటికన్ని చదివెదవు ?

గీ॥ ప్రొద్దుపోయిన నేనెట్లు • దిద్దగలను
అడ్డువచ్చువీరులవీడి • యరుగనగునె ?
రథ్యములకీలసత్తమైన • రథముడిగిరొ
పోరుమునునంతలోవాసిఁ • బొందువలయు ॥ 35

కృష్ణ— [సాశ్చర్యముగా] ఏమియీసాహసము. త్యక్తరథుఁడవై యెట్లొంటరిగాఁ బోరెదవు ?

అర్జు— బావా! నీయవ్యాజకరుణా కటాక్షము లేక్షణములో నాపైఁబడెనో యప్పటినుండియే నాకీసామర్థ్యము. యెందులకీవృథా వాదము. దిగుదిగు నీవు గుర్రముల బాగుఁజేయుము. [కృష్ణుఁడుదిగఁగా నేదానునుదిగును.]

కృష్ణు— పార్థా! నేఁబోయి యచ్చటనే బాగుజేసుకొని తీసుకవచ్చెద.

(అనిరథముతో నిష్క్రమించును)

[నేపథ్యమునఁగలకలానంతరము.]

గీ॥ అర్జునామునపైనిని • వ్యాస్త్రిసమితిఁ
బర్వుచు బలంబులే తెంచెఁ • బదిలముసుమి
గాండివప్రముక్తశరాళిఁ • గావరంబ
డంచి మాదురక్షణముఁగా • వించుమిపుడు ॥ 36

అర్జు— గీ॥ నందనందన | యిందుఁగం • దొంద నేల!
కాంచువారి దగ్ధంబుఁగా • వించుచుంటి
దివ్యశరపరంపరలేసి • తృటినినిపుడు
గుర్రములమాత్రమీవుబా • గుసవరించు॥

(అనిబాణములేయఁ బెద్దయగ్నిజ్వాల కనంబడును)

కృష్ణు— (ప్రవేశించి యానందమున నర్జునుఁ గౌఁగిలించుకొని)

చ॥ అరరె! విరోధిమధ్యమున • నశ్వములన్ సవరింపఁ జేయునీ
వరశరశక్తి యద్భుతము • పార్థ! యిఁకొక్కటి ముచ్చటించెదన్
పొరులు జలంబుఁగోరియున • యంబునొగర్చుచునుండెఁగావునన్
సరగున వానికిన్ జలమెు • సంగినగాని మొలంగలేవుసూ 38

అర్జు— బావా! నీకరుణయునది యున్నయెడల నది యెంతపని? చూడుమిప్పుడు-

గీ॥ నేనే పితృభక్తుఁడనయితి • నే నిసురలు
నన్నుమెచ్చుట నిజమేని • యున్నధర్మ
జుఁడిలసత్యవంతుఁడేయెనఁ • బుడమి పగిలి
జలము వెలికెగరెడినా • శరవరమున॥ 39

(బాణమేయ భూమినుండి జలము జుమ్మని యెగురుచుతోడనే దుందుభులు తదువాతెనాకాశమున)

మ॥ భళిరే! యర్జున నీదుశౌర్యగరిమన్ • వర్ణింపఁగా శక్యమే
నరనారాయణులన్న మీరలెకదా • నవ్యప్రభావంతులై
ధరణీచంద్రవిభసూర్యమున్ దమయశో • ధావళ్యమున్ బర్విభా
సురసంపత్ప్రభులై విరోధిహరులై • శూరాత్ములై కాంతులన్ 40

కృష్ణ— అర్జునా! వింటివా! దేవతలపలుకులు (అనిలోనికిఁబోయి రథముతోఁబ్రవేశించును)

అర్జు— రథమధిష్టింతునా (అని యెక్కి)

కృష్ణ— [తానునెక్కి] అర్జునా కనుంగొనుమీవాజులవేగము! నీయాశుగములకన్న వేగముగాఁబోవుచున్నవి సుమా!

(అంతఁదెరలోఁ బెద్దకలకలము)

కృష్ణ— ఏమిదియింతచప్పుడు

అర్జు— మరేమియులేదు. రారాజుగారి సంరంభము నాచేతి శాతబాణములఁ జవిజూచుటకై యేతెంచుచున్నట్లున్నది.

[తెరలో]

శా॥ ఓరీ! యర్జున యోరి! కృష్ణ! నిలుఁడీ • యెక్కింతసేపచ్చటన్
రారాజాశుగజాలమేయుచుభవ • త్ప్రాణంబులన్ బీల్చెడిన్

అర్జు— రా రా వేగమెబీరమేల పశువా! • రారాజవే నీవునున్
ఘోరాజిన్నిను దుష్టమార్గణములన్ • గుప్పించి యేడ్పించెదన్ ॥ 41

దుర్యో— [సారథిద్వితీయుఁడై రథముపై బ్రవేశించి] అరె! దుష్టాత్మ

శా॥ ఏమంచిప్పుడు పల్కితోరి తులువా • హీనప్రచారాత్ములై
భీమన్ బల్వురు కూడుటే యశముగా • భావించితే బాలిశా!

అర్జు— భీమన్ బల్వురు గూడుటే పరునియుం • బన్ గూడ యత్నించుటో
యేమో చూతము ముందు నాకు రణమి • మ్మింతేని ధైర్యంబుతో॥ 42

కృష్ణ— కురురాజా! శూరమ్మన్య!

ఉ॥ శూరుఁడవైరణస్థలియ • శోలలనాదరణాదటన్ గనన్
బీరములాడవేల గెలు • పే వినుపించును శౌర్యధైర్యముల్

దుర్యో— పిరుఁడ నేనటంచుఁగడు • ప్రేలకుమోరి మురారిభీరువై
ద్వారక నీటఁగట్టితివి • దానికతంబుఁ దలంచుకొమ్మికన్॥

ఛీ! ఛీ! నీపౌరుషము గూడ లెక్కఁ జెప్పుకొని మావంటి
శూరుల నధిక్షేపింపఁజొచ్చితివి. చాలుఁజాలునింక నూరకొని
మావంటివారలకుఁ దేరుఁదోలి బ్రతుకుము

కృష్ణ— ఔనౌను నీవంటిశూరుఁడనే నెట్లగుదును నీచేసినయుద్ధము లొకటియా రెండా! నీపాట్లు నీకేజ్ఞాపకముండవు నేఁజెప్పెదవినుము

గీ॥ ఏనునీవంటి వీరుఁడ ♦ నెటులనగుదు
ఘోషయాత్రలఁజేసిగ ♦ గ్గోలుపడితి
నా? విజయుచేతఁగొప్పగొ ♦ యంగఁబడితి
నా? తమరిబోఁటిశూరుఁడ ♦ నౌటకెందు?॥ 14

దుర్యో— నిక్కముగాఁగానేరవు

అర్జు— [అర్ధోక్తియందే]

గీ॥ ఓరి! దుష్టాత్మయిపుడైనఁ ♦ జేరిశరణు
వేఁడిన విడుతుఁగానినీ ♦ పీచమడఁతు
దేవదేవుని విష్ణునిఁ ♦ బట్టగడఁగి
తౌర! యోరికురుకులకు ♦ ఠార క్రూర॥

దుర్యో— [అర్జునతో] ఛీ! ఛీ! మూఢాత్మా! సిగ్గులేక యేమనిబోయితివిరా కుక్కా

చ॥ తినుటకుఁ దిండిలేకయతి ♦ దీనతఁ గానలఁ బట్టియేడ్చునీ
యనుజులు నగ్రజుల్ కలిసి ♦ యాయదువంశకుఠారుపాదముల్
వినయముతోడఁ బట్టుచురు ♦ వేషవిదుండని రాజ రాజనా
ప్రణమదరాతుడన్ బహువు ♦ పాదముఁబట్టఁగ నాకు నేటికిన్॥

అదియుఁగాక శఠాత్మ! దుర్మార్గుఁడగు నీవు సరిపోయినదికాని యీవే సత్కులమందుఁ బుట్టినవాఁడవైన నీవెట్టిగొల్లనిఁ జేర్చుదువా?

కృష్ణ— ఓరోరిదురాత్మ నీనెలతక్కువగుణంబులు పోనిచ్చుకొంటివికావు నీవునెప్పుడు నిదియేయేడ్పయిపోయినది కానీనునిమాటల వీనులఁబెట్టి నీనోటికివచ్చినట్లెల్ల ప్రేలగడఁగితివి నీపోకాలము తటస్థించినది. ఇఁక నెంత మైదారుపిరి యీయార్భాటము ఇఁకనైన బుద్ధిఁదెచ్చుకొని నీదాయాదులగు పిరికోఁగల సి సుఖింపుము

దుర్యో— ఓరోరి! తుచ్ఛా! పాలుబోతా! యింతయుద్ధము జరిగిన తరువాత సంధిఁ జేయవచ్చితివఁటరా ఖలాత్మ! యిప్పుడు నాబాణాగ్నిజ్వాలకుశలభములు కాక బ్రతుకుడు తరువాతఁ జూచికొందము.

అర్జు— చెట్టుచచ్చుకాలమునకుఁ బుట్టకుక్కమూతిపిందెలవలె మీకులము నాశన మొనర్పఁ బుట్టితివిరా పశువా! మీపాపములువర్ణించుటకు సరియైన పదములేలేవురా! మీరలుద్భవింపకయే పోయిన నీకులమున కీట్టిచేటుమూడు నా? యీదేవదేవు దిట్టనీనాల్కపడకుండుటకు కారణమునీకర్మానుభవ మింకఁదీఱలేదు

దుర్యో— ఓరోరి! జాల్మ్రుఁడా! నపుంసకా! స్త్రీవంచకా! నీబోటియాఁడమ్మండల కీతఁడు దైవము కాబోలు నేమి. యితఁడే దైవమా మూఢుఁడా నక్కయెక్కడ దేవలోకమెక్కడ?

మత్తకోకిల— కాలుఁజాలునిఁ కేమికావలెఁ ♦ జక్కఁబల్కితిమూఢుఁడా
యాలగాపరియైనగొల్లఁడ ♦ హావికుంఠనివాసుఁడే
పోలఁజూడఁగనింద్రజాలిక ♦ పూరుషుండుమహాత్ముఁడే
యేలయింకవృథావివాదము ♦ లిద్దరిన్ సమయించెదన్॥ 47

అర్జు— కృష్ణా! పాకము ముదురుచున్నట్లున్నది! సెలవా?

కృష్ణ— అతఁడే సెలవడుగుచున్నాఁడు జాగేల?

అర్జు— ఓరోరి! దురాత్మ (బాణము వేయవానికిఁ దగలకయేకిరింధపడును)

కృష్ణ— (ఆశ్చర్యముతో) గీ॥ అర్జునా! యేమిచిత్రమిా ♦ యధమునకును
బాణజాలంబుదగులక ♦ మానియుండె

అర్జు— ద్రోణుఁడిచ్చినకవచంబు ♦ వానినిలిపె
గానియిప్పుడెసమయింతుఁ ♦ గాంచుమిత్రుటి॥ 58

సేనిదే సర్వకవచఘ్నంబను దానిసంధించియేయుచుంటేని
(యేయుదాని నశ్వత్థామ నఱకును)

కృష్ణ— అయ్యో! దీనినడుమనే యశ్వత్థామత్రుంచినాఁడు పోనిమ్ము మఱి సంధించుము.

అర్జు— కృష్ణా?

గీ॥ దీనినేరుపుమరలసం ♦ ధింపరాదు
కానఁగాంచుము నేనుసం ♦ గ్రామభూమి.
వానిచేతనెకవచంబు ♦ వదలఁజేసి
పారఁగొట్టుదుశరపరం ♦ పరలనేసి॥ 49

[అని బాణములేయ దుర్యోధనుని సారథి రథ్యములుగూలును.]

దుర్యో—[తనలో] ఆహా!

క॥ ఏమీయీతని శౌర్యము
సామంతంబగుకవచము ♦ జక్కఁగదునిమెన్
నామానముదక్కఁజెసెం
గ్రామాంగణమందునిలువఁ ♦ గాఁబారవలెన్ ॥

(అనిపాఱిపోవును తోడవీరును నిష్క్రమింతురు.)

ఇది చతుర్థాంకము

ఓమ్

శుభమస్తు.

సైంధవార్జునము.

పంచమాంకము.

ప్రదేశము-రణభూమి

ప్రవేశము-పూర్వోక్త భటులిద్దరు.

1 వ భటుఁడు-బావా! బ్రతికియున్నావా?

2 వ భటుఁడు-చావఁగా మిగిలినాను.

1 వ భ-ఎవరుచావఁగా మిగిలినావు?

2 వ భ- నేనే.

1 వ భ—నీవుచావఁగా నీవెట్లుమిగిలితివి?

2 వ భ—అదే! చిత్రమా? నాదేహమిప్పుడు చావలేదు నాప్రాణములు చచ్చినవికనుక నే నేను చావఁగామిగిలినాను.

1 వ భ—నీప్రాణములు చచ్చి నీదేహములేదనఁగ?

2 వ భ—నీమొగము! చంపుచున్నావు! పెద్దమ్మా! నాప్రాణము లీలోకములో లేవు నాకన్న ముందేగి యచ్చట నాకుబస మొదలగునవి గుదుర్చుటకుఁ బోయినవి

1 భ— ఎక్కడ?

2 భ— వీరస్వర్గములోఁ

1 భ—అదెక్కడ

2 భ—అది యిక్కడకు దాదాపుగా రెండుమైళ్లుండును.

1 భ—నీప్రాణములకుఁ దోడెవ్వరులేరా?

భ—లేకేమి డబ్బది పద్మనొకండుగురు ముందేగినారు.

1 వ భ — ఈకందాయింపంతా యెవరు?

2 వ భ — ఇంక నెవ్వరు మనపాలిటికీదినమర్జునుండే!

1 వ భ — అయిన నీప్రయాణము నిశ్చయమన్నమాటే?

2 వ భ — నీతోపాటే!

1 వ భ — నేనీకందాయింపులోరాను.

2 వ భ — మఱియెవ్వరున్నారు?

1 వ భ — సరి సరి యెఱుంగరాయేమిటి? అర్జునక్షేమంబు తెలియక సాత్యకి బ్రతిమాలి ధర్మరాజుగారు మనపాలిటికి యమధర్మరాజులాగున నే పంపినారు

2 వ భ — ఆఁ! ఆఁ! మన మునలాని దాఁటినాఁడావాఁడు?

1 వ భ — ఒక్కనమస్కారము లంచముఁ గొట్టులోనికిఁ బోనిచ్చినాఁడు

2 వ భ — అయిన నీవుగూడ సిద్ధమేయన్నమాట

1 వ భ — ఆ !

2 వ భ — మఱిపదపద

(నిష్క్రమింతురు)

1 వ రంగము.

ప్రదేశము–రణభూమి | ప్రవేశము– ధర్మజ భీములు

భీముఁడు– మహాత్మా!

శా॥ అన్నామీరిటు దుఃఖమొందఁదగునా ♦ యావంతయున్ జెప్పకే
యెన్నండైనభవద్వచోనియతికిం ♦ తేఁదప్పి నేనుంటి నే
మన్నింపన్ దయఁజూచినాకుఁద్రుటినిన్ బ్రో ♦ త్సాండమాకార్యమే
నన్నిండారుముదంబుతోఁ దెలుపుఁడా ♦ నందంబుతోఁ జేసెదన్॥

ధర్మ— (కన్నీటితో) అనుజా భీమ సేనా!

మ॥ మునుముందొక్కటి పాంచజన్య నినదం ♦ బున్ వింటి నేకాని పా
ర్థునిశంకధ్వనిరాక సాత్యకిని నెం ♦ తో తొట్రుపాటొందిపం
పినవాఁడున్ నరుఁజేరవట్లగపడెన్ ♦ భీమంపుసంగ్రామమం
దున నెట్లుండెను యర్జునుండకట!

(అనిపైఁజెప్పలేక భీమునిఁ గౌగలించుకొనియేడ్చును)

భీము— ... ... గం • దున్ బొంద నేలన్నయా!॥ 2

(అని గూర్చుండఁబెట్టును)

అగ్రజా! శాంతింపుము

ఉ॥ శోకము బొంద నేలమదిఁ • జూచిన నాతని కేమి లోపమా
హా! కమలావిభుండరద • మాలములోఁ నొగ లెక్కి తోలఁగా
నాకపి శేఖరధ్వజము • నల్లలనాడనభంగ వాజుఁడై
నాకవిభూద్భవుండు కద • నంబున గాండివ మెక్కువెట్టనే
లోకమునంగలండతని • రోషకషాయితదీప్తిఁజూడఁగా॥ 3

కావున నావంతయు వెఱవఁ బనిలేదు యథేచ్ఛనైతమరిచ్చటఁ బొరిపొచ్చెములేక యుద్ధముజేయవచ్చు.

ధర్మ— తమ్ముఁడా!

గీ॥ ఎన్ని సెప్పిన నామన • పేమొకాని
నెమ్మదించ కభయముతో • నిండియుండెఁ
గాన నెట్లైన నీవిప్డు • వానిఁజేరి
విజయవార్తలఁద్వరలోన • విశదపఱచు॥ 4

భీము— గీ॥ ఏనెయిటనుండిపోయిన • నీగురుండు
తనప్రతిజ్ఞల నెరపనే • మనఁగలాను

ధర్మ— నెరపుటెట్టులవానిస • మరమునందు
జంపఁబుట్టుదృష్టద్యుమ్నుఁ • డింపుఁజెలఁగ॥ 5

తమ్ముఁడానీవెన్నిజెప్పినను నామనసున్నన కెక్కుటలేదు నాకై చింతింప వలదు. నీవేగక తప్పదు.

భీము— అట్లైన నోయగ్రజా! నీయిష్టము వచ్చినట్లేయొనర్చెదను శాంతులఁగుము (తెరవంక దిరిగి) బావా! బావా! (అనిపిలుచును)

ధృష్టద్యుమ్నుఁడు—(ప్రవేశించి) బావా! నమస్కారము (ధర్మజునకు నమస్కరించి) వృకోదరా! ఏమిరావించినది?

భీము— ఏమియులేదు

గీ॥ పూజ్యుఁడగు ధర్మజునిపట్ల • పూన్కితోడ
జాగరూకుఁడవైయుండ • సమయమయ్యె

నేనిదే యర్జునునిజాడ ♦ నేగుమంచు
నాజ్ఞ జేసిన వల్లెయం ♦ చరుగుచుంటి॥ 6

దృష్ట— బావ!

చ॥ కరువలిచూలి! యేటికిటు ♦ గట్టిగనన్యునకుక్ వరేక వచింప
పరణములో గురుండునర ♦ పాలునిఁ గన్నులనెత్తి చూడఁగాఁ
దరమఁటె నాదు ప్రాణమున ♦ దాతను పందుమెలంగుచుండఁగా
సరగునఁబోయి ధర్మజుని ♦ శంకలదీర్పు బకాసురాంతకా॥ 7

భీము— అట్లెయగు నేనిదేపోయెద! మహాత్మా! సెలవా (ధర్మజునమస్కరించి)

ధర్మ— (సంతోషముతో) పోయి వేగమే వానిఁ జూచినట్లే సింహనాదమొనర్పుము.

భీము— చిత్తము (నిష్క్రమించును)

ధర్మ— ద్రుపదాత్మజా! కనుంగొనుమప్పుడె ద్రోణుని మనభీముఁడు సమీపించినాఁడు ఆహా!

దృష్ట— బావా! చూడుమా ధనురాచార్యుఁడా ఖగశతంబులఁబుంఖానుపుంఖంబుగా నపారపారావారమగునట్లు కృపారసంబు చిలునగవు నెపంబున ఝెటిక వెలువడుచుండ మన వృకోదరు డాకినాఁడు అయ్యో చూడనేలేదు మన గాలిచూలిచేఁ జాలసైన్యము గూలినదిసుఁడీ

ధర్మ— వినుమా మహానుభావుఁడగు కుంభసంభవుఁడేదియో మందహాసముతోఁగూడిన ముఖారవిందముందు మొందు వాక్రుచ్చుచున్నాఁడు

(తెరలో)

క॥ చలమున వసునీవిటనీ
బలమొప్పఁగ గెలిచికాక ♦ వశమే మొనకున్
గలయక సౌరఁగా నీత
మ్ముఁడనుమతుండీయిరెకాదె ♦ మొనసౌరఁగలిగెన్॥

దృష్ట— (సంతోషముతో) బావా! ధర్మరాజా కాంచుము కాంచుము.

గీ॥ తమ్ముని విషయమనినవా ♦ క్యమ్ములకును
కోపరసముబ్బ బెబ్బులి ♦ కూకలట్లు

బొబ్బరించుచు మొగమెరు • వ్రగదురంగ
భీకరంబుగఁబెళ్కెడి • భీముఁడిదిగో॥ 9

(తెరలో)

క॥ ఏమీ మానరుఁడొక్కట
సామాన్యపురథికుఁడవడిగి • సైన్యముఁబారు నే
భీమపుసురబలమైనన్
దామసకునఁబఱపుఁగాక • ధనురాచార్యా॥ 10

ధర్మ— అయ్యో! ఇంక నేమియో యనుచున్నాఁడు వీనితో నెవ్వఁడును సాహసించక పోయెఁగదా

(తెరలో)

చ॥ మొనఁజొరగాభయంబున న • మోనమయంచు ప్రియంబునల్పున
ర్జునుఁడను గానుసుమ్ము పటు • రోషకషాయితదీపితేక్షణ
ప్రణమదరాతిజాలుఁడఁగ • రాళగదాలలితుండ ఖండనం
బున గురువంచునిన్ వదలఁ • బోలునె శత్రుఁడనై మెలంగఁగా॥

[తరువాతఁ బెద్దకలకలము]

ధర్మ— [ఆతురముతో] ఇఁక నేమున్నదిఁక నేమున్నది! కట్టా! ద్రుపదాత్మజా!

మ॥ గదసారించిమహోగ్రకోపము జెలం • గన్ ద్రోణుపైనేయన
య్యది పృథ్వీతలమెల్ల జల్లదరఁగా • నాశ్చర్యమైపోయివే
చదిపెన్ సారధిరథ్యముల్ రథముతో • జచ్చెన్ గురుండక్కటా
కదనంబిట్టుగు రూత్రముల్ చనుటకే • తాబోలుఁ కావించుటల్॥ 12

దృష్ట— మహాత్మా! విచారించెద రేల!

గీ॥ గురుఁడితరులచేఁగూలుటల్ • జరగునట వె?
వానిమృత్యువు నేనై • పరఁగుచుండఁ
గాంచుమామూలమెలమెల • గదలుచుండెఁ
బృథివికిని దాఁటి దెబ్బద • ప్పిశోనఁబోలు॥ 13

భయము లేదు వగవకుఁడు.

[అంతఁ దెరలోఁ బెద్దకలకలము]

ధర్మ— అదేమికలకలము?

ధృష్ట— మఱేమియులేదు. ద్రోణుని పరాభవము గన్నులారఁజూచిన మనవారి భేరీనినాదములు నుద్దండభుజాదండుఁడైన భీమసేనున కడ్డురాలేక పాటిపోవుకౌరవులయార్పులును జయోత్సాహుఁడై మన గాలిచూలిచేయు సింహనాదము నొకపెట్టనంత కలకలమైనది

ధర్మ— కనుగొనుమల్లదె మఱలనొకతేరుగూర్చుకొని వడముడికడ్డుపడి బెడిదములగు నంపజొంపములు గుప్పించుచున్న యాద్రోణుని

ధృష్ట— [పరికించి] అదేమి భీముఁడు తేరుడిగ్గ నుఱికినాఁడు

[మఱలపరికించి యానందముతో] హాయి! హాయి!

బావగారూ! పరికింపుఁడు మీతమ్ముని పరాక్రమము

గీ॥ బిట్టువానకుఁదలయొగ్గు ♦ వృషభమట్లు
దిట్టరియయిపోయి గురుని ♦ తేరుచేత
బట్టివిసరివిసరిపాఱ ♦ వైచెనహహా!
యిట్టిధీరుని నేనెందు ♦ నెఱుఁగనెఱుఁగ ॥ 14

(తెరలోఁబెద్దకలకలము)

ధర్మ— (సంతోషముతో) ద్రోణుఁడల్లదిగో మెల్లమెల్లఁగఁ దెల్లమొగముతో మొనకు బాఱివచ్చుచున్నాఁడు.

కృష్ణ— బావా! బావా! పరికించుమదే దూరముగా నాబకాసురాద్యనేకరాక్షసాంతకుఁడైన భీమునకెట్లు కురుసైన్యము వెన్నిచ్చి పరువం జొచ్చినదో!

ధర్మ— దూరముగా నుండుటచే నంతగాఁ గనంబడలేదు.

ధృష్ట— ఔనౌను.

(తెరలో సింహనాదముతోఁ బాంచజన్య దేవదత్త ధ్వనులు వినంబడును)

ధర్మ— (ఆనందముతో ధృష్టద్యుమ్నుఁ గౌఁగిలించుకొని) ద్రుపదాత్మజా! నాకు కర్ణరసాయనమగు సింహనాదము దానికిఁదోడుఁ బాంచజన్య దేవదత్తంబులు వినంబడియె నాశంకలన్నియుఁ దీఱె. రమ్ము పోయి యామొనఁజూచి కొందము.

ధృష్ట— చిత్తము.

(నిష్క్రమింతురు)

2వ రంగము.

ప్రదేశము రణభూమి— ప్రవేశము పూర్వోక్తభటులిద్దరు

1వ భ— బావా ! నీకుమగలెందఱు ?

2వ భ— నాకు నీకుఁగలిపి యొక్కఁడేమగఁడు.

1వ భ— తరువాత ?

2వ భ— ఇప్పుడంతా వెరసి ముగ్గురు.

1వ భ— క్రొత్తమగని ప్రచారమెట్లున్నది ?

2వ భ— క్రొత్తమగనివలెనే యున్నది.

1వ భ— అనఁగ ?

2వ భ— అనఁగనేమిటి ? యిద్దరుమగల ద్రోసిరాజుజేసివచ్చిన మగని నలువులకు గిరికుక్కరు మనుటకును వీలుండదుకదా ! అందునకొఱకు కొంచెము సుకారమెక్కువ పడునట్లు చర్చర్త్ర నేవాఁడు. పెద్దేఁగాఁ గొట్టుటకు సిద్ధముగా నున్నాఁడు (పరికించి) కాంచుమిదివఱకే కర్ణుని ముమ్మారు నఖక్షతములకు బదులు బాణక్షతములఁ జేయనోర్వలేక పాఱివచ్చియు మఱలఁజచ్చినట్లుపోయి కలియుచున్నాఁడు.

1వ భ— ఔనౌను అదినేకాంచనేలేదు (పరికించి) కనుంగొనుమా మూఁఢ దుర్యోధనునిదనస్నేహితుని పాట్లఁజూడలేక తమ్ముళ్లకుఁ జేయివిడచి యేమియో వక్కాణించుచున్నాఁడు.

గీ॥ ఓరి! శత్రుంజయాసుదే ♦ హండధోరి
సాదుతమ్ముళ్లార ! యివజు ♦ మీఁదనవిల
జుంపటుల ఘోరశరముల ♦ జాండమదర
నేయుచుండఁ జూచెదరేల ♦ యేగుఁడిపుడ ॥ F5

2వ భ— బావా ! చూచితివా యన్నచెప్పిన చొప్పునఁ బోయినమన శత్రుంజయాదిసురుకుమారుల పాట్లనస్త్రవిశిఖవాతిచే వారితలలు క్రిందవ్రాల్లుచున్నవి.

1వ భ— అయ్యయ్యో భీముని రథ్యములు నేలఁగూలినవి ఇఁక నేమున్నది

2వ భ— చూడమేవో భీముఁడుగ్రుఁడై వ్యాఘ్రముఁబోలి బాణమ్ముచున్నాఁడు

(తెరలో)

ఓరోరి దుష్టాత్మ

గీ॥ కాంచుమిప్పుడె లేఖులో ♦ కఁటుఁగందు
వోత్రివాక్కూర ! కర్ణనీ ♦ వారు బెదర

(మఱియొకగొంతుతో) ఓరోరి తిండిపోతా !

బెదరుటకు నేనుగానలోఁ ♦ బారుగలేదు
అతులబలములుదినుచు నే ♦ నడలలేదు ॥ 16

2వ భ— ఆహా ! భీమసేనుఁడుగ్రుఁడై సమగ్రముగా నారిలాగి తనభుజశక్తి దెలియునట్టి లోకఘనశక్తి కర్ణునిపై వైచెను.

1వ భ— భయములేదులే ! కర్ణుఁడద్దానిమధ్యనే నఱికినాఁడు. అయ్యయ్యో మన ఘటోత్కచునంతలో వృకోదరుఁడడరి యజ్జుఁడైన సూతజుపైనురుకుటయు నాతఁడు భీరువై కేతనపుబల్లక్రింద నొరగుటయు భీముఁడద్దాని నెఱుంగక క్రిందకురుకుటయుఁ గర్ణుఁడుఁదోడనె బాణములేయ మొదలిడుటయు నయ్యో ! జూడుము.

1వ భ— బావా ! చూడుము పాపము.

గీ॥ తన్నుఁగాపాడుకొనుటకై ♦ తెగినయాయు
ధంబులేక యర్జునుచేత ♦ దళితమాగ
జములఁజేఁబట్టి శరములఁ ♦ జదుపుచుండె
మోసపుటుట్లు జేయు సూతాధ ♦ ముండు జెలఁగ ॥ 17

2వ భ— నారాయణ ! నారాయణ ! చుట్టుపట్టులనున్న పీనుఁగుతిట్టలపై మూయమైన బాణజాలనోర్వలేక మఱుఁగు వెదకుచున్న యావృకోదరుఁజూచి ననబ్బబ్బ నాకడుపు చెఱువగుచున్నది.

1వ భ— బావా ! బావా ! అయ్యయ్యో ! ఏమిచెప్పుదును.

గీ॥ చేయునదిలేక ఖిన్నుఁడై ♦ సిగ్గువాడమి
మఱుఁగుజేరినభీముని ♦ మొఱకుఁడగుచు
వింటికోలనుబొట్టను ♦ నంటఁబొడిచి
పలుకుచున్నాఁడు కర్ణుఁడు ♦ కులికియదిగో ! ॥

(తెరలో)

భీమా! తిండిపోతా!

ఆ॥ వె॥ ఓరి! తిండిపోత ♦ పోరేలరాకీవు
నిల్లఁజేరిపడుదువు ♦ మెంతయైన
కన్నుఁగానకీవు ♦ కదనంబులో మము
బోటివారిఁజేరు ♦ టేటిబుద్ధి? ॥ 19

మఱియు

చ॥ వనములయందు నాకులను ♦ బండ్లనుదింపు మెలంగ లేకయీ
రణమహికేలవచ్చితిరి ♦ రాఁదగునేయిటుసిగ్గులేక; వీ
వనితపరాభవింపఁబడి ♦ బాగుగనున్నదె? ధర్మజుండు దా 0
గనియమముల్ చెలంగిసుఖి ♦ గా? నరుఁడున్ బురుషత్వమందెనే? ॥ 2

2వ భ — ఛీ ఛీ వీనిబ్రతుకుగాల సిగ్గులేని యీరకుక్కవలెతోఁక ముడిచి మూత్రరుఁ బారిపోయెకాక ముసలిముండయైనఁ జేయనేరని పనిజేసి మోసపుచ్చి యుచ్ఛపువిజయ మొందితినిగదాయని విఱ్ఱవీగుచున్నట్లు మాట్లాడినాఁడో దుర్మార్గుఁడు. వీనికర్జునిచే నింకెంతకింపయున్నది. చూడుము (పరికించి) హాయి హాయి నేనని నట్లైయైనది! చూచితివా!

గీ॥ దూరమునసనుండికర్ణుని ♦ త్రుళ్ళుఁజూచి
ఘెళ్ళుమని బాణమెక్కటి ♦ వింటఁదొడిఁగి
గొల్లటంచునురారాజు ♦ గోలపెట్ట
ఘొల్లసేసెను గర్ణునా ♦ గొల్లఁడలర ॥ 12

2వ భ — మనభీముడేడీ పాపము..

1వ భ — తనసారధి విశోకుఁడు తెచ్చిన తేరెక్కి మఱలఁ గర్ణునిపై బడిభావజని తకోపానలము జల్లారుషఘ్ను జెట్టిదములగు ప్రదరములఁ బుంఖానుపుంఖము గాఁబఱపుచున్నాడు.

2వ భ — రారమ్ము మనపాలటికొక్క బాణము చాలును.

1వ భ — సరేపద. పద.

నిష్క్రమణము.

(తోడనే కృష్ణార్జునులు రథారూఢులై ప్రవేశింతురు.)

అర్జు— (సందేహ సూచకముగా) బావా సాత్యకి పరాభవంబున నాకుగడుంగడు జింతదొంతరెక్కుచున్నది. నేఁజేసిన యీ యధర్మముగూడ నాకేదియో సంశయము గలుగఁ జేయుచున్నది.

కృష్ణ— నీచేసిన యధర్మమేమిటి ?

అర్జు— పరుఁడగు సాత్యకితోఁ బోరుచున్న భూరిశ్రవుని భుజాదండ మూరకనె అరుటయే యధర్మముకాదా ?

కృష్ణ— బాగు బాగు యీలాగు నుండవలె ధర్మము.

ఆ॥ వె॥ నీదు స్నేహితుండు ♦ నిర్మలశిష్యుండు ।
సాత్యకిని నతండు ♦ చంపనుండ
వానిభుజమునరుక ♦ దానినధర్మమ
టంచుఁబలుకుచుంటి ♦ సహహాసివు ॥ 22

చ॥ పలువురు జుట్టుముట్టిపసి ♦ వానిరథంబుఁ బడంగఁజేసితు
ల్వాలవెనుకేగివిల్తునిమి ♦ ప్రాణముదీసిన ధర్మమేకదా ?
పలువురతోరణంబెసలు పక్షిశ్రిము మొందతుదన్ బరాభవం
బులుబడుచుట్టి స్నేహితునిఁ ♦ బోవనధర్మమె ? ధర్మవేత్తవో॥ 23

ఈధర్మ సూక్ష్మమింటివద్ద సావకాశులమై యోచించుకొనవచ్చును గాని ముందుజరుగఁబోవు కార్యమాలోచింపుము. యేలయనిన

ఉ॥ రవియుఁజాలగ్రాలఁజొచ్చెనిటసం ♦ గ్రామంబునన్ఘోరమ
య్యేవిరోధుల్ చలమొప్పనిల్చిరయయో ♦ యెట్లింక నాదుష్టసైం
ధవునిన్గూల్తువో ?

అర్జు— కంటికికన్గనంగనై ♦ నన్జంపుదున్గానిచోఁ
బవరంబుఁదునఁజంపు బెట్లికనుసం ♦ ప్రాప్తించునో చెప్పుమా ॥ 24

కృష్ణ— [చిఱునగవుతో] కానిమ్ము నాచాకచక్యము గొంచెముజూతువుగాక

[అంత నాకాశంబంతయుఁ జీకటులగును]

అర్జు— మహాత్మా యదేమి యిట్లంధకారమైనది.

కృష్ణ— [చిఱునవ్వుతో] మ కేమిచేచు

గీ॥ నాదుచాకచక్యంబునఁ ♦ సంగఁజేయ
మాయలాఁడనుగాననీ ♦ మాయబన్ని
తపనుగప్పితినందుచేఁ ♦ దమము పెఱిగె
సంధ్యవేళనితోఁచఁగ ♦ సైంధవునకు ॥ 25

కావుననీకుఁద్వరలో వానితలనఱుక ప్రయత్నింపుము.

(తెరలో)

గీ॥ సూర్యుఁడల్లదెయస్త్రాద్రిఁ ♦ జారఁగఁబోయె
సైంధవుని ప్రాణములఁబ్రోవ ♦ సమయమిదియె
యొక్కత్రుటిలోన నర్జునం ♦ డుచ్చరించు
ప్రతిజ్ఞలెల్లను వ్యర్థమౌఁ ♦ బదిలపడుడు ॥ 26

కృష్ణ— (ఆతురముతో) అర్జునా! యర్జునా!

గీ॥ తపనుఁడిప్పుడువేగమ ♦ స్తమయమందె
నంచువేడ్కతోఁబడమర ♦ నరయుచున్న
సైంధవుఁడదేకనంబడు ♦ శంకలేల ?
శిరసునఱుకఁగాఁదగుగురు ♦ శరమువిడుము ॥ 27

అర్జు— మహానుభావా! కానవచ్చుచున్నాఁడు. (బాణము సంధించిభక్తితో)

మ॥ వరబాణంబ! త్వరన్ రిపున్ రణములోఁ బల్వుర్ కనన్ మెచ్చగా
సరిగాఁద్రెళ్ళఁగఁజేసిరమ్మిటకు నీ ♦ శక్తిన్ విడంబించుచున్

[అనిబాణమేయగానే]

కృష్ణ— [అత్యాతురముతో]

ధరపైనాతనిమస్తకంబుపడఁగాఁ ♦ దప్పౌనునీవయ్యదం
బరమందాడఁగ జేయుమిప్పుడు భవ ♦ ద్బాణప్రయోగంబునన్ ॥ 28

అర్జు— మహానుభావా! తమయాజ్ఞ శిరసావహించుచున్నాను.

(అనిబాణమేయు శిరసుదివికేగి యక్కడనతని బాణకలన నాడుచుండును)

అర్జు— కృష్ణా ఏటికీవింత

కృష్ణ— మఱేమియులేదు. యీతనితండ్రి యీతని మస్తకము నేల బడవైచినవా మూర్థము వేయువ్రక్కలగునట్లు శపించెను. కావున నిద్దానిఁబాఱ

ముచే వాని చేతిలోననే పడునట్లు చేయుము. వానిపటుము వానినెత్తిని
గొట్టినట్లగును.

అర్జు— (అబ్బురముతో) ఆతఁడిప్పు డెక్కడనున్నాఁడు ?

కృష్ణ— కురుక్షేత్రంబున సంజవార్చుచున్నాఁడు.

అర్జు— అట్లైనసరే ! [అని పాశుపతము సంధించి]

గీ॥ శంకరుని చేత మెలఁగున • స్త్రంబఁ నీవు
నాపయినిదయఁగల్గిక్ష • ణంబులోన
నీశిరమ్మును వానిపి • తృకరమంద
పడఁగ వైచుము జేయుదు • వందనములు ॥ 29

[అని బాణ మేయ శిరమెగిరిపోవును]

[అంతఁ దెరలో]

క॥ ఎక్కడనుండియొ యీశిర
మక్కజముగ వృద్ధతపసి • హస్తమునఁబడెన్
వెక్కసమైయిలఁద్రోచిన
వ్రక్కలయెన్ వానిశిరము • రారండయ్యో ॥ 30

కృష్ణ— [అమితానందముతో నర్జునుఁ గౌఁగలించుకొని]

చ॥ గెలిచితిమింక సందరుసు • ఖింపనిలింపులకింపునింపునీ
బలముదిగంతదంతురిత • పాండురకీర్తిఁ విరాజితంబయెన్
బలరిపు నూన ! సత్యపరి • పాలన భీకరశత్రుశోషణా
యిలఁగలరే ! భవద్విశిఖ • బృందమునకఁ భడకుండువారహా ! ॥ 31

అర్జు— [చిఱునవ్వుతో] బావా ! ఆత్మస్తుతిఁ జేసుకొనెదవేల ?

కృష్ణ— ఆత్మస్తుతి యెక్కడదిక్కడ ?

అర్జు— ఆత్మస్తుతి కాదా ? చక్రాని(! ద్రిప్పవాఁడేసడప బాగుగ నడచిన దన నెట్లుండునో యట్లు కాదా ? పోనియిదియే నాప్రతిజ్ఞయనిన నీకూనాకు భేదము లేనప్పుడది యాత్మస్తుతి కాదా ?

కృష్ణ— ఇదియా నీయాత్మస్తుతి ? నాసంతోషముపట్టఁజాలక యట్లంటిని. నీవనిన ట్లోడకుండ పలసినవిన్నియు లేకపోయినఁజుక్కాని యేమి చేయఁగలము.

అర్జునా! ఇప్పటికి మనమనుకొన్నవన్నియు సిద్ధించినవి. ఇఁక మనకేమైన కోర్కెలున్నవా?

అర్జు— మహానుభావా! కోర్కెలేటికి? అయినను గోరుమని సాక్షాద్భగవంతు డెయ్యడుగనూరకుండరాదు కావున.

మంగళమహాశ్రీవృత్తము.

ఏగృహము జూచినమ ♦ హీస్థలిని సంపదల ♦ నెంతయువిరాజిలుచునుండఁగ్
ద్యాగమును భోగమును ♦ ధర్మము దమంతనెస ♦ దావసుధవర్తిలుచురాఁగన్
రోగరహితుండయిన ♦ రుండుసతముఁదనని ♦ రూపితములైనపనులఁ స
ర్వాగమహితుండయిమె ♦ లంగఁగవిరాజులుతి ♦ రంబురహితోఁజెలఁగుగాతఁ ॥ 32

కృష్ణు— తథాస్తు. తథాస్తు.

(నిష్క్రమణము)

గద్య.

శ్రీమద్గాడేపల్లివంశ సల్లలిత పల్లవి తమల్లికా వల్లరీఫుల్ల కుసుమానుపమాన పవిత్ర భారద్వాజస గోత్రా సమానానుభవైక బ్రహ్మవిద్యాధురంధర వెంకటశాస్త్రిపుత్ర మిత్రానందదాయసు జనవిధేయమార్య నారాయణాభిధేయ విరచిత సైంధవార్జున నామ నాటకము పంచమాంకము.

సంపూర్ణము.

కీర్తనలు.

(1) 5-14 నకులుడు—కరహరిప్రియరాగం—రూపకతాళం

పట్టిగుణముల పెట్టిబలమున ♦ జెట్టియభిమన్యుండిలన్
గట్టిగను యీపద్మవ్యూహము ♦ గుట్టెరింగిన వాడగున్ ॥ ప ॥
గట్టులుకయీ వీరులురువడి ♦ ముట్టడింగొనదావడిన్
గుట్టుచెడి బడబాణతతులను । గొట్టకనుమానండోగిన్ ॥ ప ॥
యిట్టిదిట్టరి యీజగంబున । బుట్టడని నేనెరుగుదున్
బట్టియని సందియము నొందక । బంపుధర్మజవానికిన్ ॥ ప ॥
యిపుడు వీనిని బంపకుండిన । నీల్గుమన మోహార మొగిన్
రిపులతో ద్రోణుండు సేడీకృపుడు । వడిదుర పిల్లగాన్ ॥

(2) 7-28 అభిమన్యుడు—బలహంసరాగం—ఆదితాళం.

సెలవునిమ్ము రిపులబట్టిచెండివేసెదన్ ।నిలువనీక కౌరవులను నలమివంచెదన్ ॥ సె
తులువలైన వీరవరుల నిలనుగలిపెదన్ । బలురథికులు నడల బాహుబలముజూ
పెదన్ ॥ సె
బలుసేనల బాణవహ్ని బాల్చుచేసెదన్ । దిటవుమెరపి కీర్తి నిలను దేజరిల్లెదన్ ॥ సె

(3) 16-5 దుర్యోధనుడు—మలయమారుతం—ఏకతాళం

రక్షింపు రక్షింపుమా । గురుదేవ । ర ॥ యీబాలుని బారినిజేరి సైపలేము ॥ ర ॥
చండమార్తాండుడనన్ । నిండువేడి మీతోనిండి వెలిగెడి ॥ ర ॥
మాక్షికములగ్గినీ । వీక్షించి మర్గ్గీన విధమాయెమమింక ॥ ర ॥

(4) 24-6 భీముడు—యమునారాగం—అదితాళం

లకనిన్ను బాశి బ్రతుకంగజాలానాదు।బ్రారబ్ధమిటులాయెగా।అహా నాయన్నా॥బా
ంచినాపూర్వసంచితామెల్లానిం న్నే । ద్రుంచిదాపురామాయెగా । అహా ॥ ద్రు॥

కరుబున్న నేలా ఈశిరులున్న నేలానిన్ కరముగూడాకయున్నను॥ అహా ॥ క ॥
బరుతెందరున్న నేమి ఫలమునీవులేకున్న పాపచిత్తుడనైతిగా॥ అహా॥ పా॥

(5) 28-5 అర్జునుడు—అసావేరి—అటతాళం

యేమనినైతు నావిధి ॥యె॥ ప్రేమనునిను బెంచి పెద్దవగుదువని పెండ్లిజేసి నేనుంటిగా అహా నాయన్నా॥ యేమి ॥
బలువురము మేముండి పాపమనా కానిన్నా । పాపులపాలద్రోసితి॥ అహా । యె॥
బారుడేటికిపద్మ్రంధము మొహరించే । పరగనేనులేకుండగా ॥ ఆ ॥
బలువురునో కాటిగాఁ బాలునిబట్టిజంపా । బాపమనగా తగదె॥ ఆ ॥ యె॥

(6) 29-24 అర్జునుడు—అమీరుకళ్యాణి—అటతాళం

పాపియగు సైంధవునిరేపే । బట్టిప్రంచెదజూడుడీ పాపమనకయ పాపిశంకరు ప్రాపుజేరిన పీడికన్ ॥ పా ॥
యినుడు హస్తాచలమునందున నింపుమీరుచునుండగన్ । దాపునను కర్ణాదియోధులు ధైర్యమునగాపాడగన్ ॥ పా॥
దుష్టులగుదుర్యోధనాదుల । దులుపదనములు బలుపడిన్ బరువువడయర్జునుడుపీడన బట్టి జంపిన దుష్టునిన్ ॥ పా ॥

(7) 38-9 సుభద్ర—శ్యామరాగం—ఆదితాళం

కన్నకూన నిన్నుబాశి కనలుదానరా । నావిన్నపంబు నీదుచెవుల । వినవదేమిరా ॥క॥
యవ్వాయవ్వాయనుచువెంట। నాడనెవరురా। దవ్వుసేయనిముసమైన దాళలేనురా ॥ క ॥
తండ్రిముద్దుదీరదివిరి। దయనుబలుకరా । కన్నదాన నెటులకరిన। ఖర్మమోర్తురా ॥క॥
నీవులేని సంపదలిల నిలువనేలరా। బాలుమాలిధాతగతిని। బాదుచేసెరా ॥ క ॥

(8) 37-29 చారుడు—బిలహంసరాగం—ఆదితాళం

పారీపోవగాసాగే। ఆమందుడు డెందము గందగుందుచును ॥ పా ॥
కన్నులనీరులొలుకా। గన్నదమువార। తెంనోన్నినిందమ్యములు బలుకా ।

ఘిన్నుడై నలవంచి | సన్నసన్నా నేనురువడి ॥ బా ॥
కర్ణాదాదిగానగగా | గురుకృపాశల్యులెంతో గతులాగోణుగా |
ఒన్నగామేన బాణిముమ్నా జాలుననుచు ॥ బా ॥
రారాజు జైబట్టుక | నిలువరయోరి తులువాయనుచు దట్టగా |
బలుకాక నీవన్న బలుకులకేవాడు ॥ బా ॥

(9) 71-12 కృష్ణుడు—జంఝూటిరాగం—ఆదితాళం

దునుమసమయామిదె | అ ; పాపియాసైంధావు బట్టిదిట్టమూలై ॥ దు ॥
యినుడుగ్రుంకేనానుచు నాదగుమాయ యనిగానకను బొంగుచూ |
యరికోననిలచీ యాననమెత్తుచున్నాడు ॥ దు ॥
వంతలుదీరగను | యాశతృడు | నంతామునోంఢగను | నెంత్రావేగరమున |
ద్రుంతువోగాంతును ॥ దు ॥ ౨ ॥
కురురాజు జింతిల్లగా యాకర్ణాదులు | వడిగంపింపగా |
బరువడియారాజు | దలనీడబడకుండ ॥ దు ॥ 3 ॥

(10) అందరు—మంగళకాశికరాగం—రూపకం

మంగళమిదె మంగళాంగునకు | ఉమా | యంగానాపతికినీ లాంగునకు శుభ ॥మం॥
కృష్ణునకును | రిపుజిష్ణునకు | వర్ధిష్ణునకును యాదివిష్ణునకు శుభ ॥ మం ॥ మం ॥
సైంధవాజ్ఞన నాట్యసాత్మ్యునకు | సాధుపక్షారక్షణ విచక్షునకు శుభ ॥ మం॥

నవలలు

సౌందర్యతిలక-రెండుభాగములు	1	0
హేమలత	0	8
అహల్యాబాయి	0	8
మహాపురుషుల జీవితములు-మొదటిభాగం	0	12
డిటో రెండవభాగము	0	10
రాజస్థానకథావళి	0	12
డిటో రెండవభాగము	0	12
వినోదములు మొదటిభాగం	0	4
డిటో రెండవభాగము	0	4
వీరబలవినోదములు	0	6
అబలాసచ్చరిత్రరత్నమాల	1	0
కృష్ణదేవరాయచరిత్ర	1	4
గృహకల్లోలనివారణి	0	8

పద్యకావ్యములు.

వరాహపురాణము	1	0
మార్కండేయపురాణము	1	4
పద్మపురాణము ఉత్తరఖండం	1	4
భోజరాజీయము	1	0
ఉత్తరహరివంశము	1	4
మొల్లరామాయణం	0	8
ప్రభావతీప్రద్యుమ్నం	0	8
రాజశేఖరచరిత్ర	0	8
అడిదం సూరకవిగ్రంథములు	0	8
హరిశ్చంద్రోపాఖ్యానము (శతకాంకః)	0	8
కవిరాజమనోరంజనం	0	8
జైమినీభారతము	0	10
సుదక్షిణాపరిణయం	0	10
చమత్కారమంజరి	0	4
ప్రబోధచంద్రోదయం		½
వైజయంతీవిలాసము	0	6
దశావతారచరిత్ర	1	0
విజయవిలాసము	0	6
రసికజనమనోరంజనం	0	6
శ్రీవిజయచకోరచంద్రోదయం	0	6
ఆముక్తమాల్యద సటీక	2	8
శృంగారనైషధం	0	6
కళాపూర్ణోదయం	1	8
సరసభూపాలీయం	0	8
ఆంధ్రభాషాభూషణం	0	2
అప్పకవీయం	0	12
సులక్షణసారం	0	8
నీలాసుందరీపరిణయం	0	4
సుబ్రహ్మణ్యచరిత్ర	0	10
శశిరేఖపద్యం	0	4
శ్రీనాథునివీధినాటకం	0	1
చిత్రరాఘవము	1	0

డ్రామాలు.

గయోపాఖ్యానం	0	8	చంద్రగుప్త		12
ప్రసన్నయాదవము	0	8	విచిత్రబిల్హణీయం	0	8
పారిజాతాపహరణం	0	8	పాండవజననము	0	9
సుగుణమణి	0	8	పాండవప్రవాసం	0	12
చంద్రకాంత	0	8	పాండవవిజయం	0	12
సంగీతశశిరేఖ	0	8	పాండవఅశ్వమేధం	0	12
అభినవరాఘవము	0	8	పాండవఉద్యోగం	0	12
హస్తినాపురం	0	8	పాండవఅజ్ఞాతవాసం	0	6
ఉషాపరిణయం	0	8	నర్మదాపురుకుత్సీయం	0	12
సుశీల	0	8	సారంగధర	0	8
పీష్వానారాయణరావువధ	0	8	ప్రచండచాణక్యం	0	12
జయంతజయపాల	0	6	విప్రనారాయణచరిత్ర	0	12
అభిజ్ఞానశాకుంతలము	1	0	విజయరాఘవము	1	0
వేణీసంహారం	0	14½	వనవాసరాఘవము	0	12
మల్లికామారుతం	0	14	కుశలవనాటకము	0	12
ప్రబోధచంద్రోదయం	0	10	సంగీత సత్యహరిశ్చంద్ర	0	12
ద్రౌపదీస్వయంవరం	0	8	వరూధినీవిలాసము	0	10
సంగీతపాశుపతార్జునం	0	8	చిత్రనళీయం	1	4
సంగీతసైంధవార్జునం	0	8	విషాదసారంగధర	1	2
హరిశ్చంద్ర	0	8	చంద్రమతీపరిణయం	0	8
కలభాషిణి	0	12	సంగీతసావిత్రి	0	4
బొబ్బిలియుద్ధం	0	12	దక్షిణగోగ్రహణం	0	4
గులేబకావళి	0	13	రత్నావళి	0	6
జయచంద్రచంద్రరేఖావిజయం	[0	12	ప్రహ్లాద	0	4

వలయువారీక్రింది యడ్రస్సునకు దరఖాస్తులు పంపవలెను.

కర్రా అచ్చయ్య బుక్కుసెల్లరు,

రాజమండ్రి.